# నేడు జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటన



2లో...

*సిరిసిల్ల బ్యూరో, ఆగస్ట్ 07, ప్రభాతవార్త :*
రాజన్న సిరిసిల్ల జిల్లాలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు పర్యటించనున్నారు. మంగళవారం సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో మంత్రి కెటిఆర్ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్ కుమార్, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబులతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు చేయనున్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు వేములవాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన నంది కమాన్ జంక్షన్‌ను ప్రారంబించనున్నారు.


# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 8, ఆగష్టు 2023 | 16 పేజీలు


# చేనేత కార్మికులకు అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం



2 లో..

*ఎలిగేడు,ప్రభాతవార్త :*
జాతీ చేనేత దినోత్సవం సందర్భంగా హైదురాబాద్‌లోని బిఎంఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన జాతీయ చేనేత సంబరాలు కార్యక్రమంలో గౌరవ చేనేత జౌలి శాఖ మంత్రిని కేటీఆర్ ని చేనేత శాలు వాతో సత్కరించిన పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్. అ కార్యక్రమంలో మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ ఎల్ రమణ,మాజీ ఎంపీ రాపోలు ఆనంద్ భాస్కర్ హాౠండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ పవర్లూమ్ అండ్ టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి,వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించు కున్నాక ముఖ్య మంత్రి కేసీఆర్ ...

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి



2లో...

## -అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్

*కరీంనగర్ ప్రభాతవార్త:*
ఆగస్టు 15న భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విస్తృత ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించుటకు గ్రౌండ్‌ను, డయాస్‌ను పోలిస్, రెవెన్యూ అధికారులు చక్కని అలంకరణతో సిద్ధం చేయాలని అన్నారు. వేడుకల సందర్భంగా ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ డివిజన్ అధి కారి, అర్బన్ తహ సిల్దార్‌ను ఆదే శించారు.



వివరాలు 2 లో..

జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

# బాధితులకు సత్వర న్యాయం గ్రీవెన్స్‌డే లక్ష్యం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*
అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్‌డే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అన్నారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డే భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 29 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

# రవాణా వాహనాలకు తప్పనిసరిగా ఫిట్‌నెస్ ఉండాలి

- స్కూల్ బస్ డ్రైవర్లు ట్రాపిక్ నియమాలను పాటించాలి
- ప్రతి పాఠశాల బస్‌లో సిసి కెమోరాలు ఏర్పాటు చేసుకోవాలి
- సిరిసిల్ల డిఎస్పి ఉదయ్ రెడ్డి



వివరాలు 2 లో..

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :*
ప్రతి పాఠశాల బస్ డైవరులందరు ట్రాపిక్ నియమ నింబందనలపై అవగా కల్గియుండాలని సిరిసిల్ల డిఎస్పి ఉదయ్ రెడ్డి అన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల సత్వర పరిష్కారం

- ప్రజావాణి కార్యక్రమానికి 211 అర్జీలు
- అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్

*కరీంనగర్ ప్రభాతవార్త:*
ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి 211 దరఖాస్తులను ఆమె స్వీక రించారు. సమస్యల పరిష్కారం కొరుతూ వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను...



2 లో..

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముమ్మరంగా ఏర్పాట్లు చేయాలి

కరీంనగర్ ప్రభాతవార్త:

**మొదటి పేజి తరువాయి :** సోమవారం కలెక్టరేట్ ఆడి టోరి యంలో ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్స వ వేడుకల నిర్వహణ జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో భారత స్వాతంత్ర దినోత్స వ వేడుకలను పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించుటకు గ్రౌండ్‌ను, డయాస్‌ను పోలీస్, రెవెన్యూ అధికారులు చక్కని అలంకరణతో సిద్ధం చేయాలని అన్నారు. వేడుకల సందర్భంగా ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ డివిజన్ అధికారి, అర్బన్ తహసిల్దార్‌ను ఆదేశించారు. వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు వచ్చు ప్రజలకు, విద్యార్థులకు త్రాగు నీటిని వాటర్ బాటల్స్ సమకూర్చాలని, మున్సిపాల్ అధి



కారులను ఆదేశించారు. మైక్ ఏర్పాట్లను ఉప కార్య నిర్వాహక సమాచార ఇంజనీర్‌ను ఆదే శించారు. స్వాతంత్ర దినోత్స వ వేడుకల సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించుటకు వీలుగా వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని జిల్లా పౌర సంబంధాల అధికారిని ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథ కాలతో కూడిన స్టాళ్లను, శక టాలను ఏర్పాటు చేయాలని, సంక్షేమ శాఖ అధికారులను ఆదే శించారు. ఈ సమావేశంలో డిఆర్డీఓ శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, పిడి మెప్మా రవీందర్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు నతానియల్, జిల్లా పౌర సరఫరాల అధికారి సురేష్, ఏసీపీ ప్రతాప్, ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సుపరింటెంట్ కృష్ణప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి, జిల్లా సహకార అధికారి మనోజ్‌కుమార్, ఈఈ పంచాయతీ రాజ్ శ్రీనివాసరావు, వయోజన విద్య ఉపసంచారకులు జయశంకర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో మంత్రి కెటిఆర్ పర్యటన

సిరిసిల్ల బ్యూరో, ఆగస్ట్ 07, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామరావు పర్యటించనున్నారు. మంగళవారం సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో మంత్రి కెటిఆర్ ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వినోద్ కుమార్, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబులతో కలిసి అభివృద్ధి కార్యక్ర మాలకు శంకు స్థాపనలు, ప్రారం భోత్సవాలు చేయ నున్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు వేముల వాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన నంది కమాన్ జంక్షన్‌ను ప్రారంబించనున్నారు. ఉదయం 10.30 గంటలకు చింతల్‌ఠాణా గ్రామ పంచా యితీలో నూతనంగా ఏర్పాటు చేసిన 42 డబుల్ బెడ్ రూం ఇండ్లను మంత్రి ప్రారంబిస్తారు. ఉదయం 11 గంటలకు జిల్లా ఆసుపత్రిలో డయా లసిస్ సెంటర్, డిఈఐసి సెంటర్, మాతృసేవా సెంటర్, ఆసుపత్రి ఆవరణలో బయోగ్యాస్ ప్లాంట్‌ను ప్రారంబించ నున్నారు. ఉదయం 11.30 గంటలకు మహలక్ష్మి అమ్మవారి ఆలయం సమీపంలో మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ప్రారంబి స్తారు. మద్యాహ్నం 12 గంటలకు మూల వాగువద్ద అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్, మద్యాహ్నం 12.30 గంటలకు శ్యామకుంట జంక్షన్ వద్ద వెజ్ మార్కెట్ మద్యాహ్నం 1 గంటకు బద్దిపోచమ్మ ఆలయం అభివృదినద పనులకు, శివార్చన స్టేజీకి శంకు స్తాపన చేయ నున్నారు. మద్యాహ్నం 1.30 గంటలకు భక్తుల సౌకర్యార్థం 100 గదుల కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేయ నున్నారు. మద్యాహ్నం రెండు గంటలకు కలెక్టరేట్‌లో లంచ్, అనంతరం 3 గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బిసీ బందు పథకంలో బాగంగా 600 మంది లబ్దిదారులకు చెక్కులను అందించనున్నారు.

## చేనేత కార్మికులకు అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుంది

ఎలిగేడు,ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** జాతీ చేనేత దినోత్స వం సందర్భంగా హైదురాబాద్‌లోని బిఎంఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన జాతీయ చేనేత సంబరాలు కార్యక్రమంలో గౌరవ చేనేత జౌలి శాఖ మంత్రిని కేటీఆర్ ని చేనేత శాలువాతో సత్కరించిన పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్. అ కార్యక్రమంలో మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ ఎల్ రమణ,మాజీ ఎంపీ రాపోలు ఆనంద్ భాస్కర్ హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ పవర్లూమ్ అండ్ టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి,వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక ముఖ్యమంత్రి కేసీఆర్ చేనేత జౌళి మంత్రి కేటీఆర్ అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి నేత కార్మికులు ఆర్థిక పురోభివృద్ధి సాధించే విధంగా చేశారని అన్నారు. ప్రతిఏటా కోటి 20 లక్షల బతుకమ్మ చీరలను నేత కార్మికులతో తయారు చేయించి పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అనుకోని పరిస్థితులలో నేత కార్మికుడు మరణిస్తే 5 లక్షల రూపాయల బీమా సొమ్ము ఆ కుటుంబానికి చేరే విధంగా ఏర్పాటు చేశారని అన్నారు. 59 సంవత్స రాల వరకే ఉన్నటువంటి ఇన్సూ రెన్స్ వయస్సు ను 75 సంవత్స రాల వరకు నేత కార్మికులకు పెంచారని అన్నారు. ఆరోగ్య భీమా కార్డులు కూడా అందించే అందించారని అన్నారు. నూలు,రంగులపై 50 శాతం సబ్సిడీ ప్రభుత్వం ద్వారా ఇస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పదివేల పైచిలుకు ఉన్నటువంటి గుంత మొగ్గాలను ఫ్రేమ్ మొగ్గాలుగా ఆధునికరించే పథకం తీసుకు వచ్చారని అన్నారు.




నేత కార్మికులకు రుణమాఫీ పథకం మరమగ్గాల ఆధునీకరణ పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి నేత కార్మికు లను కడుపున పట్టుకొని చేసుకుంటున్నారని అన్నారు. నేత కార్మికుల సంక్షేమం కోసం ఇంత గొప్పగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కి,చేనేత జౌళిశాఖ మంత్రి కేటీఆర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల చేనేత కళాకారులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రవాణ వాహనాలకు తప్పనిసరిగా ఫిట్ నెస్ చేసుకోవాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** ప్రతి పాఠశాల బస్ డైవరులందరు ట్రాఫిక్ నియమ నింబందనలపై అవగా కల్గియుండాలని సిరిసిల్ల డిఎస్పి ఉదయ్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రవేటు పాఠశాలల బస్సు డ్రైవరులందరికి పిల్లల చట్టాలపై, ట్రాపిక్ నింబందనలపై అవగాన కార్యాక్రమం డిఎస్పి నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అదేశాల మేరకు జిల్లాలోని ప్రవేయిటు పాఠశాలల బస్ డ్రైవర్స్‌లకు ట్రాపిక్ పై అవగాన సదస్సు నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతి డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ కల్గియుండాలని అన్నారు. ప్రతి పాఠశాలల బస్సు లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. బస్ డ్రైవర్ తీసుకోవాల్సి న జాగ్రతలపై అవగాహన నిర్వహించారు.ఎక్కువగా స్కూల్ బస్సు లకి సంబందించి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయిని తెలిపారు. వాహనలకి సంబందికి పత్రాలు అన్ని ఉండాలని , పిట్ నెస్ తప్పని సరిగా చేయించుకోవలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డిఎస్పి నాగేంద్ర చారి , ఎల్లా రెడ్డి పేట సిఐ శశిధర్ రెడ్డి, వేములవాడ సిఐ కరుణాకర్, సిరిసిల్ల ఎస్ఐ ఎల్లగౌడ్, ట్రాపిక్ ఎస్ఐ రాజు పాల్గొన్నారు.



## బాధితులకు సత్వర న్యాయం
## గ్రీవెన్స్‌డే లక్ష్యం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అన్నారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 29 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.గ్రీవెన్స్ డేలో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.భూ సమస్యల విషయంలో అన్ని కోణాలలో సమగ్రంగా విచారణచేసి,క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను తెలుసుకొని అందుకు అనుగుణంగా బాధితులను తెలుసుకొని అందుకు అనుగుణంగా బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.

## ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల సత్వర పరిష్కారం

కరీంనగర్ ప్రభాతవార్త:



**మొదటి పేజి తరువాయి :** ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి 211 దరఖాస్తులను ఆమె స్వీకరించారు. సమస్యల పరిష్కారం కొరుతూ వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటూ, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 211 దరఖాస్తులను స్వీకరించగా అందులో జిల్లా పంచాయతీ అధికారికి 15, మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించినవి 12, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ 15, ఆర్ అండ్ బి 4, కరీంనగర్ ఆర్డీఓ కార్యాలయానికి 6, తహసిల్దార్ కరీంనగర్ రూరల్ 15, గంగాధర తహసిల్దార్‌కు 14, మానకొండూరు తహసిల్దార్ 14 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిపి 116 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, జిల్లా అధికారులు శ్రీనివాస్, డిపిఓ వీరాబుచ్చయ్య, ఏడీ సర్వే అండ్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ అశోక్, జిల్లా ఎస్‌పి అభివృద్ధి అధికారి నతేనియల్, బిసి అభివృద్ధి అధికారి రాజమనోహర్, పీడీ మెప్మా రవీందర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ నరేందర్, డిఎంఓ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## జనహిత కార్యక్రమానికి రెండు దరఖాస్తులు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జనహిత కార్యక్రమానికి రెండు దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఇందులో ఒకటి భూ సమస్య, మరొకటి పెన్షన్ కోసం దరఖాస్తు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ం ఎఈ వెంకటేశ్వర్లు, ఐకెపి ఎపిఎం రజిత, ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ తదితరులున్నారు.

# నేత కార్మికులు ఆర్థిక పురోభివృద్ధి సాధించేలా చేసిన కెసిఆర్, కెటిఆర్

**- జూలపల్లి జడ్పిటిసి, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల**



పెద్దపల్లి, ప్రభాతవార్త. సిఎం కెసిఆర్, చేనేత, జౌళి శాఖ మంత్రి కెటిఆర్ అనేక సంక్షేమ పథకాలను తీసుకు వచ్చి నేత కార్మికులు ఆర్థిక పురోభివృద్ధి సాధించే విధంగా చేశారని రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు, జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సంబురాలను హైదరాబాద్‌లోని బిఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో జూలపల్లి జడ్పిటిసి, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్‌ను జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ చేనేత శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా కోటి 20లక్షల బతుకమ్మ చీరలను నేత కార్మికులతో తయారు చేయించి పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అనుకోని పరిస్థితుల్లో నేత కార్మికుడు మరణిస్తే 5లక్షల రూపాయల బీమా సొమ్ము ఆ కుటుంబానికి చేరే విధంగా ఏర్పాటు చేశారని అన్నారు. 59 సంవత్సరాల వరకే ఉన్నటువంటి ఇన్సూరెన్స్ వయస్సును 75 సంవత్సరాల వరకు నేతకార్మికులకు పెంచారని అన్నారు. నేత కార్మికుల సంక్షేమం కోసం ఇంత గొప్పగా పని చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌కు ఈ సందర్భంగా జూలపల్లి జడ్పిటిసి, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్టీ విద్యార్థులకు ఎంటిఎఫ్, ఆర్‌టిఎఫ్ నిధులను విడుదల చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఎస్టీ విద్యార్థులకు ఎంటిఎఫ్, ఆర్‌టిఎఫ్ నిధులను విడుదల చేయాలని, ఎస్సీ బాలికలకు ఎస్ఎంహెచ్ కళాశాల హాస్టల్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీపల్లి రవీందర్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బాలసాని లెనిన్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎంటిఎఫ్, ఆర్‌టిఎఫ్ నిధులు విడుదల చేయాలని కలెక్టరేట్ ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి ఎస్టీ విద్యార్థుల బడ్జెట్ విధులైనప్పటికీ నాలుగు నెలల నుంచి నేటి వరకు ఖాతాలో జమ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న టిఎస్‌టిడిఓను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్ఎంహెచ్ కళాశాల, హాస్టల్స్ ఏర్పాటు చేయాలని పది సంవత్సరాల నుంచి పోరాటం చేయడంతో, గత జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ హాస్టల్స్ లలో బాలురు, బాలికల అడ్మిషన్ చేసుకోవాలని పత్రికా ప్రకటన ఇచ్చారని, కానీ బాలికల హాస్టల్ టెక్నికల్ ప్రాబ్లం ఉందని ఏర్పాటు చేయకపోవడాన్ని ఖండించారు. వెంటనే వీటిని పరిష్కరించాలని, లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మోదంపల్లి శ్రావణ్, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ నాయకులు స్టాలిన్, సిద్ధు, నవీన్ తదితరులున్నారు.

# ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచి కార్యాలయాన్ని ప్రారంభించిన మేయర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని మార్కండేయకాలనీలో ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచి కార్యాలయాన్ని రామగుండం నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ సోమవారం ప్రారంభించారు. సోమవారం జరిగిన ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. వినియోగదారులను ఇబ్బందులకు గురి చేయకుండా సేవలందించాలని సూచించారు. ముత్తూట్ ఫైనాన్స్ వరంగల్ ప్రాంతీయ మెనేజర్ కోటేశ్వర్ రావు మాట్లాడుతూ ముత్తూట్ ఫైనాన్స్ ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం పని చేస్తుందని, వినియోగదారుల అవసరాలను బట్టి గంటల సమయంలోనే వారికి సేవలందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మంచికట్ల దయాకర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, బాలరాజ్‌కుమార్, బొడ్డు రవీందర్, కల్వల సంజీవ్, సీనియర్ జర్నలిస్టు నాయిని మధునయ్య, అడప శ్రీనివాస్ తదితరులున్నారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

కడెం, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు స్థానిక అంగన్‌వాడీ టీచర్ ముల లక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు, బాలింతలకు కిశోర బాలికలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించి అవగాహన కల్పించారు. గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం పట్ల వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సెక్రటరీ రమాదేవి, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ ప్రతాప్‌సింగ్, పెత్తర్పు అంగన్‌వాడీ టీచర్ సుమలత, ఆషా వర్కర్ గోదావరి, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలి

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ పట్టణంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ పథకంలో అర్హులైన పేదలకు కేటాయించాలని కోరుతూ సోమవారం రోజున ఖానాపూర్ బిజెపి అసెంబ్లీ నేత రమేష్ రాథోడ్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కలెక్టరేట్‌ను బాధితులతో కలిసి ముట్టడించారు. జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డికి ఖానాపూర్ పట్టణ డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు అవకతవకలపై కూలంకుషంగా రమేష్ రాథోడ్ వివరించారు. కలెక్టర్ వరుణ్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ బాధితులతో మాట్లాడారు. ఈ విషయమై అధికారులతో మాట్లాడి అర్హులకు న్యాయం చేస్తామని హామీనిచ్చారు. డబుల్‌బెడ్ రూమ్‌లు పేదలకు కేటాయించే వరకు ఖానాపూర్ పట్టణ ప్రజలకు అండగా ఉంటానని రమేష్ రాథోడ్ భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, అంజుకుమార్‌రెడ్డి, ఖానాపూర్ బీజేపీ పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్, ఖానాపూర్‌ఖ మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ ,మండల ప్రధాన కార్యదర్శి మామిడాల సుధాకర్, ఉపాధ్యక్షులు ఎనుగందుల రవి, బీజేపీ సీనియర్ నాయకులు తోకల బుచ్చన్న, దాదేమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారుల సేవాకేంద్రం ప్రారంభించిన మేనేజర్ ప్రశాంత్

సారంగాపూర్, ప్రభాతవార్త :

సారంగాపూర్ మండల కేంద్రంలో ఎస్బిఐ ఖాతాదారుల సేవా కేంద్రాన్ని ఆ బ్యాంకు మేనేజర్ ప్రశాంత్ సోమవారం ప్రారంభించారు. ఖాతాదారుల సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ కమిటి జిల్లా కస్టమర్ రిలేషన్ షిప్ ఆఫీసర్ తోట రాజేశ్వర్, బ్యాంక్ సిబ్బంది, ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్, క్యాషియర్ వెంకట్ కృష్ణ, క్లర్క్ రాకేష్ గౌడ్, ఈశ్వర్, ఖాతాదారుల సేవా కేంద్రం నిర్వాహకులు ఎనుగంటి చంద్రమోహన్‌గౌడ్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐసిసిఎం ఓసిపి 3 ఫిట్ సెక్రటరీగా ఎండి.సాదిక్ పాషా

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఎస్ఐసిసిఎం ఓసిపి 3 ఫిట్ సెక్రటరీగా ఎండి.సాదిక్ పాషా నియమితులయ్యారు. ఆర్జీ 2 ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎర్రగోళ్ల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఎస్ఐసిసిఎం సమావేశానికి అధ్యక్షులు బొల్లం మధు మోహన్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ సొప్పదండి దుర్గా ప్రసాద్, నాయకులు బోనగిరి సమ్మయ్య, ఓసిపి 3 మినిస్ట్రియల్ స్టాఫ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫిట్ సెక్రటరీ నియామకం కోసం ఏకగ్రీవంగా సాదిక్ పాషాను బలపరచడంతో నియమితులయ్యారు. తనపై నమ్మకంతో ఈ నియామకానికి సహకరించినందుకు ప్రతీ ఒక్కరికీ సాదిక్ పాషా కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ఐసిసిఎం బలోపేతానికి కృషి చేస్తానని, మినిస్ట్రియల్ స్టాఫ్ సమస్యల పరిష్కారానికి ముందుంటానని అన్నారు. సమావేశంలో లక్ష్మణ్, మూర్తి, గుప్తా, కనకరాజు, బ్రహ్మానందం, మోహన్; చారి, రమేష్, కొమురయ్య తదితరులున్నారు.

# సీపీఆర్ విధానంపై అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సీపీఆర్ విధానంపై గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో సోమ వారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆకస్మాత్తుగా గుండెపోటు వచ్చిన పక్షంలో తీసుకోవల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారి వేణుగోపాల్‌రెడ్డి సీపీఆర్ విధానం ద్వారా క్లుప్తంగా వివరించారు. ప్రమాధం జరిగినప్పుడు ఫస్ట్ ఎడ్ తదితర వాటిపై అవగాహన కల్పించారు. సీపీఆర్ విధానంతో పాటు ప్రమాద భద్రతపై స్థానిక ఎస్సై మహేష్ అవగాహన చేశారు, ప్రమాదాలు జరుగకుండా ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కలిగే పలు అనర్ధాలు తదితర అంశాలపై వివరించారు. ప్రతీ గ్రామం నుండి ఆరుగురు వ్యక్తులను ఎంపిక చేసి సీపీఆర్, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ రమేష్, ఉప సర్పంచ్, దుబాసి రాజు, కానిస్టేబుల్ పర్శరాములుతో పాటు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఆగస్టు 10లోపు గృహలక్ష్మి పథకం కింద లబ్ధి కోసం దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఆగస్టు 10లోపు గృహలక్ష్మి కింద లబ్ది కోసం దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గృహలక్ష్మి పథకం అమలుకు సంబంధించి సిఎం కెసిఆర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసిందని, మండలంలో సుమారుగా 500 ఇండ్లకు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మంజూరు చేయించారని తెలిపారు. మండలంలో గృహ లక్ష్మి పథకం కోసం వచ్చిన దరఖాస్తుల జాబితా తయారు చేస్తున్నామని, గృహలక్ష్మి పథకం లబ్ది కోసం అవసరమైన తమ దరఖాస్తులను ఆగస్టు 10లోగా మండల కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక గృహలక్ష్మి కౌంటర్లలో సమర్పించాలని, ఆగస్టు 10వ తారీఖు వచ్చిన దరఖాస్తుల జాబితా రూపొందించి మండలంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయి విచారణ చేపడుతామని, ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం సొంత ఇంటి స్థలం ఉండి, ఆహార భద్రత, రూఫ్ ఇండ్లు లేని వారికి ప్రభుత్వ ఉత్తర్వుల జీవో నెంబర్ 59 కింద లబ్ది పొందని వారిని అర్హులుగా ఎంపిక చేయడం జరుగుతుందని, ఆగస్టు 20న క్షేత్ర స్థాయి విచారణ పూర్తి చేసి, 25 నాటికి కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు గడువులోగా దరఖాస్తులను సమర్పించాలని ఆమె తెలిపారు.

# గద్దర్ ఆశయాలను కొనసాగిద్దాం

వేములవాడ ప్రభాతవార్త:



గద్దర్ ఆశయాలను కొనసాగిద్దామని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. సోమవారం వేములవాడ మున్సిపల్ కార్యాలయం ముందు గద్దర్ చిత్రపటానికి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరు దశాబ్దాలుగా ప్రజా సమస్యలపై పోరాటం చేసిన గద్దర్ చనిపోవడం బాధాకరమన్నారు. కళాత్మకమైన ఆటపాటలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన వారిలో గద్దర్ ఒకరిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మాధవి, కమీషనర్ అవినాష్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎండిఆర్ యాక్ట్‌కు మద్ధతు తెలిపింది బిఆర్ఎస్ ఎంపీలే

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎంఎండిఆర్ యాక్ట్‌కు మద్దతు తెలిపింది బిఆర్ఎస్ ఎంపీలేనని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. కాంగ్రెస్ నాయకుడు కాల్వ లింగస్వామి ఆధ్వర్యంలో 11ఎ గనిపై సింగరేణి కార్మికుల ఆశీర్వాద యాత్ర కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి కార్మికుల కష్టార్జితంతోనే ఇక్కడ మెడికల్ కాలేజ్ ప్రారంభం అయ్యిందని, కానీ ఇక్కడి ఎమ్మెల్యే చేతకాని తనం వల్ల ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకు రాలేకపోయారని అన్నారు. గత రెండు రోజుల క్రితం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో పూర్తిగా అవాస్తవాలు, అబద్దాలను మాట్లాడి కార్మికులను మరోక్కసారి మభ్య పెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నాడే తప్పా, కార్మికులకు ఒరబెట్టిందేమీ లేదని అన్నారు. ఎంఎండిఆర్ యాక్ట్ అమలుకు కారణం బిఆర్ఎస్ ఎంపీలు మద్దతు తెలపడమేనని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కవడంతోనే ఈ రోజు సింగరేణిలో ప్రైవేటీకరణ వైపు అడుగులు పడుతున్నాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో తనకు ఒకసారి అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు మహాంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, తాళ్లపల్లి యుగేందర్, గట్ల రమేష్, బొంతల లచ్చన్న, దూళికట్ట సతీష్, రాసమల్ల కిరణ్, శ్రీనివాస్, రాజాసింగ్, ఆకుల కిరణ్, ఆష్రఫ్‌తోపాటు తదితరులున్నారు.

## ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం విశ్వకవి రవీంద్ర నాథ్ ఠాగూర్ 82వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మినారాయణ మాట్లాడుతూ భారత దేశ నోబెల్ గ్రహీత, విశ్వకవి జాతీయ గీత సృష్టికర్త, గొప్ప వ్యాస కర్త రవీంద్ర నాథ్ ఠాగూర్ 1941 ఆగస్టు 7న మరణించాడని, జనగణమన అని భారత దేశ ఔన్నత్యాన్ని గేయ రూపంలోచాటి చెగరని ముద్ర వేశారని, రవీంద్ర నాథ్ ఠాగూర్ చిన్న నాటి నుంచి సాహిత్యంపై ఇష్టం ఉండేదని, పాఠశాలకు వెళ్లడానికి ఇష్టపడని ఠాగూర్ ఇంటి దగ్గరే విద్యను నేర్చుకున్నారని, ఉదయం గణితం, చరిత్ర, భూగోళ పాఠాలను, సాయంత్రం చిత్రలేఖనం, ఆటలు, ఇంగ్లీష్ నేర్చుకున్నారని, సెలవు దినాలలోని ఏదో ఒక వ్యాపకం చేస్తూ ఉండేవారని, ఆదివారాలను సంగీత, భౌతిక శాస్త్రం ప్రయోగాలు,సంస్కృత వ్యాకరణం మీద శ్రద్ధ చూపే వారని, బెంగాలీతోపాటు ఆంగ్ల భాషలోనూ పట్టు సాధించిన రవీంద్రుడు రచనలను బాగా చదివే వారని అన్నారు.ఆయన రచనల్లో గీతాంజలి బాగా ప్రాచుర్య పొందిందని, మొదట బెంగాలీ బాషలో రచించి ఆ తర్వాత ఆంగ్లంలోకి అనువదించారని, ఈ రచనకు గాను 1913లో సాహిత్యంలో నోబెల్ బహుమతి అందుకున్నారని, విశ్వకవి అనే బిరుదును సాధించి పెట్టిందని, అంతేకాదు నోబెల్ బహుమతి పొందిన తొలి భారతీయుడు గానే కాదు ఆసియాలోనే తొలి వ్యక్తిగా రికార్డులకు ఎక్కారని, మన జాతీయ గీతంగా పిలుచుకునే జనగణమనను ఆయనే రచించారని, రవీంద్రనాథ్ పిల్లల కోసం శాంతినికేతన్ అనే విశ్వ విద్యాలయాన్ని స్థాపించారని, విశ్వ మానవతా వికాసానికి కృషి చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి రవీంద్ర నాథ్ ఠాగూర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కడారి నరేష్, రొడి చంద్రకళ, మమత, స్వప్న తదితరులున్నారు.

## ఎస్ఐగా ఎంపికైన ఎన్గల్ యువకుడు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన జవ్వాజి అరుణ్ గౌడ్ ఎస్ఐగా ఎంపికయ్యాడు. ఆదివారం వెలుబడిన ఎస్ఐ ఫలితాల్లో అరుణ్ గౌడ్ మొదటి ప్రయత్నంలోనే ఎస్ఐగా ఎంపికయ్యాడు. రామస్వామి వినోదల రెండవ కుమారుడు అరుణ్ ప్రాథమిక విద్య, ఉన్నత విద్య ఎన్గల్ ప్రభుత్వ పాఠశాలలోనే కొనసాగింది. ఇంటర్ వేములవాడలో చదివారు. బిటెక్ కరీంనగర్ శ్రీ చైతన్య కళాశాలలో పూర్తి చేసి, ఎస్ఐ పరీక్షల కోసం హైదరాబాద్‌లో కోచింగ్ తీసుకొని సివిల్ ఎస్ఐగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐగా ఎంపికైన అరుణ్ గౌడ్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ తన తాత గడ్డం దేవయ్య, అమ్మమ్మ సత్తమ్మ, తల్లిదండ్రులు వినోద రామస్వామి సహకారంతోనే ఎస్ఐగా ఎంపికయ్యానని తెలిపారు. చిన్నప్పటి నుంచి పట్టుదలతో చదివి ఈ స్థాయికి ఎదిగానని తెలిపారు. ఎస్ఐగా ఎంపికైన అరుణ్‌ను గ్రామ సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య, ఉప సర్పంచ్ పులి మంజుల మనోహర్, ఎంపిటిసి కవిత ప్రసాద్, గ్రామస్తులు అభినందించారు.

## ఎమ్మెల్యే రమేష్‌బాబును కలిసిన కథలాపూర్ నాయకులు

కథలాపూర్, ఆగష్టు 7, ప్రభాతవార్త



వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబును హైదరాబాద్‌లో జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండారపు సౌజన్యగంగాధర్‌లు కలిశారు. మార్కెట్ కమిటీ అభివృద్ధి, మండలాభివృద్ది కొరకు పలు నిధులు మంజూరీకై చర్చించగా, సానుకూలంగా స్పందించారు. ఈ కార్య క్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగేశ్వర్‌రావు, రెబ్బాస రాజం తదితరులున్నారు.

## బిలాల్‌పురాలో తల్లిపాల వారోత్సవాలు

కోరుట్ల టౌన్, ఆగష్టు 7, ప్రభాతవార్త



పట్టణంలోని బిలాల్‌పుర అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్స వాలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా సఖి సెంటర్ అడ్మిన్ మనీలా మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు అరగంటలోపే ముర్రు పాలు పట్టించాలని, బిడ్డకు రోగ నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. సఖి సేవలను బాధిత మహిళలు వినియోగించుకోవాలని, సఖి సెంటర్ 365రోజులు 24గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. గృహహింస, వరకట్న వేదింపులు, యాసిడ్ దాడులు, ఆడపిల్లల అక్రమ రవాణా, బాల్య వివహాల నిర్మూలనపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సాయిఈశ్వరి, ఆశావర్కర్ విజయలక్ష్మి, సఖి సెంటర్ సోషల్ వర్కర్ శారధ, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## ఆర్‌డీఓ రాజును కలసిన ఎమ్ఆర్ఓ గట్ల రమేష్

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



హుజూరాబాద్ ఆర్‌డీఓగా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన సోలిపురం రాజును ఇల్లందకుంట తహసీల్దార్ గట్ల రమేష్ సోమవారం పుష్పగుచ్ఛం ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఇది వరకు జమ్మికుంట తహసీల్దార్‌గా పనిచేసి అందరి సుపరిచితుడై పలువురి మన్ననలను పొందిన రాజు ఇప్పుడు హుజూరాబాద్ ఆర్‌డీఓగా రావడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త.

నేడు ముత్తారం మండలం ఖమ్మంపల్లి రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట సాగు విధానంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎఈఓ మౌనిక ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# కోరుట్ల వార్త

## వ్యాపారస్తులకు, రైతులకు గొడుగుల అందజేత

కోరుట్ల, ఆగష్టు 7, ప్రభాతవార్త



పట్టణంలోని జాతీయ రహదారి వెంట కొత్త బస్టాండ్, గోదాంరోడ్, గడి బురుజు, కూరగాయల మార్కెట్లో కూరగాయాల వ్యాపారస్తులకు, రైతులకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ గొడుగులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలతో ఇబ్బందులు పడ్డ వ్యాపారస్తులు, రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం చూసి మానవతా దృక్పథంతో సేవా భావంతో గొడుగులు అందించామన్నారు. ఈ ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్‌గౌడ్, బీజేపీ పట్టణాధ్యక్షుడు దాసరి రాజశేఖర్, నాయకులు తిరుమల వాసు, సుదవేని మహేష్, మాడవేని నరేష్, పెండెం గణేష్, పోతుగంటి శ్రీనివాస్, రాజమురళి, పీసరి నర్సయ్య, మాసం ప్రసాద్, గిన్నెల అశోక్,రమేష్, పద్మారాణి, సంజీవ్, ఇట్యాల నవీన్, జ్ఞానేశ్వర్, ప్రకాష్, చాంద్‌పాషా, శ్రావణ్, అమ్ము, మణిదీప్, రమణ, లవన్, శ్రీకాంత్‌లతో పాటూ బీజేపీ, బీజేవైయం నాయకులు పాల్గొన్నారు.

## నిధుల మంజూరీ ప్రొసిడింగ్ అందజేత

కోరుట్ల, ఆగష్టు 7, ప్రభాతవార్త



పట్టణంలోని చాత్తాద వైష్ణవ సంఘ అభివృద్ధికి మంజూరైన రూ.30లక్షల నిధుల ప్రొసిడింగ్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి అన్ని సంఘాల బలపేతానికి సీయం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్న o అనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్‌లతో పాటూ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాలిచ్చే వరకు పోరాడుతాం

కోరుట్ల, ఆగష్టు 7, ప్రభాతవార్త



గద్దర్ ఆశయంతో పూలే అంబేడ్కర్ నగర్‌లో ప్రభుత్వ భూమిలో ఇళ్ల పట్టాలిచ్చే వరకు పోరాడుతామని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు లేల్లెల బాలకృష్ణ, సీపీయం జిల్లా కన్వీనర్ తిరుపతినాయక్ అన్నారు. గద్దర్ మృతిలో స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దర్ ఆశయ సాధనలో పూలే, అంబేడ్కర్‌నగర్‌లో ప్రతి కుటుంబానికి జీవో నెంబర్ 58ప్రకారం 120గజాలు కేటాయించి పట్టాలివ్వాలని, పేదలంతా ఆత్మగౌరవంతో, ఉద్యమించి ఇండ్ల స్థలాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ సభ్యులు గుమ్మడి రమేష్, రజియా సుల్తానా, పోసన్న, నాగరాజు, శంకర్, పద్మ, విజయ్, పవిత్ర, కొండన, మొబీనా, అంజత్, రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల గణేశ నవదుర్గా మండలి అధ్యక్షునిగా కటుకం గణేష్

కోరుట్ల, ఆగష్టు 7, ప్రభాతవార్త



పట్టణంలోని గణేశ నవదుర్గా మండలి అధ్యక్షునిగా పట్టణానికి చెందిన కటుకం గణేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి వేముల రాజేశం, సంకు అశోక్, కటుకం గంగారాంలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన గణేష్ మాట్లాడుతూ మండలి అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని, త్రిశక్తి ఆలయ నిర్మాణానికి అందరి సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గణేష్ నియామకం పట్ల పలువులు హర్షం వ్యక్తం చేసి, అభినందనలు తెలిపారు.

# నిరుపేదింటి బిడ్డ.. ఎస్ఐ ఉద్యోగం కొట్టాడిలా...

## వ్యవసాయ కూలి ఇంట్లో మెరిసిన ముత్యం.

## ఇటుకులపహాడ్‌లో మధుకు ఘనసన్మానం

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

ఓ పేదింటి నిరుపేద వ్యవసాయ కూలి బిడ్డ 'ఎస్ఐ' ఉద్యోగం కొట్టాడిలా.. తాను పోలీస్ ఉద్యోగాన్ని సాధించడం కోసం అహర్నిశలు కష్టపడి కన్నవారి కలలను సాకారం చేసాడు జిల్లాలోని శాలిగౌరారం మండలంలోని ఇటుకులపహాడ్‌కు చెందిన తాటిపాముల మధు. ఆదివారం వెలువడిన ఎస్ఐ ఉద్యోగాల్లో జిల్లాలో ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు తమ చక్కటి ప్రతిభను కనబర్చి సత్తా చాటి ఎస్ఐ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. అదేకోవకు చెందిన విద్యార్థి ఇటుకులపహాడ్‌కు చెందిన నిరుపేద వ్యవసాయ కూలీలపై తాటిపాముల వెంకటేశ్వర్లు-వెంకటమ్మల కుమారుడు తాటిపాముల మధు. ఎస్ఐ ఫలితాల్లో చాలా మంది పేదింటి విద్యార్థులు..మట్టిలో మాణిక్యాలులా.. ఉద్యోగం కొట్టి తమ సత్తాచాటారు. ఓ నిరుపేద వ్యవసాయ కూలీకి చెందిన కుమారుడు ఎస్ఐ ఉద్యోగానికి ఎన్నికైనాడు. నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలంలోని ఇటుకులపహాడ్ గ్రామానికి చెందిన తాటిపాముల మధు ఎస్ఐ ఫలితాల్లో విజయం సాధించాడు. తమ కుమారుడు ఈ ఉద్యోగానికి ఎంపిక అవ్వడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఓ నిరుపేద కుటుంబానికి చెందిన





విద్యార్థి ఎస్ఐ జాబ్ సాధించడం గర్వంగా ఉందని గ్రామస్తులు ఆయనను అభిందనల్లో ముంచేస్తున్నారు. కష్టే ఫలి అని మరోసారి పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లలు నిరూపిస్తున్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని తెలిసి..చదువుకుని,ఉన్నత శిఖరాలకు ఎదిగారు మధు.తాటిపాముల మధు సక్సెస్ మన అందరికి స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా సోమవారం మధును పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, విద్యార్థులు, మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి శేషరాజుపల్లి సునీత రామచంద్ర,వార్డుసభ్యులు డీకే, మాజీ ఎంపీటీసీ అక్కినపల్లి శ్రీనివాస్, సుధాకర్, మహేందర్, సైదులు, వంశీ,రాంబాబు పాల్గొన్నారు.

## తల్లిపాలతో నవజాత శిశువు మరణాలు నివారించవచ్చు: సీడీపీవో పద్మావతి

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 7:

బిడ్డ పుట్టిన గంట లోపు తల్లిపాలు ప్రారంభించడం వల్ల 22 శాతం నవజాత శిశువు మరణాలు నివారించవచ్చని ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. తల్లిపాల వారోత్సవాలల్లో భాగంగా హాలియా పీహెచ్ సీలో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పుట్టిన అరగంటలోనే ముర్రుపాలు పట్టించడం వల్ల అది బిడ్డకు ఇచ్చే మొదటి టీకా అని, డబ్బా పాలు, తేనే, గ్లూకోజ్ వాటర్ ఇవ్వడం వల్ల ఇన్ఫెక్షన్స్‌కు గురి అయ్యే అవకాశం ఉన్నదని తెలియజేశారు. మొదటి అరు నెలల వరకు కేవలం తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని సూచించారను. అరు నెలల నిండిన తర్వాత బాలామృతంతో పాటు ఇంట్లో వండే అహార పదా



ర్థాలు అలవాటు చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, ఎంపీడీవో అజ్గర్ అలీ, సూపర్‌వైజర్లు రమాదేవి, సరిత, నాగమణి, యాదమ్మ, అంగన్‌వాడీ టీచర్స్, సంఘ బంద లీడర్స్, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠం

గుర్రంపోడ్, ఆగస్టు 07, ప్రభాతవార్త:




సోమవారం మండల పరిధిలో గల పాల్వాయి గ్రామంలో తల్లిపాల వల్ల పిల్లలకు కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ కొండమల్లేపల్లి ప్రాజెక్టు పరిధిలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ సరళ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలను ప్రారంభించాలని తెలిపారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు త్రాగించడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరిగి మరియు విటమిన్ ఏ ఎక్కువగా కలిగి ఉంటారని తెలిపారు. ముర్రుపాల శిశువు తీసుకోవడం వల్ల మరణాలు రేటు 22శాతం తగ్గించవచ్చు అని తెలియజేశారు. ఈ సందర్భంగా పల్లె దవఖాన డాక్టర్ సుచిత్ర మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లలకు క్యాన్సర్ బారిన పడకుండా మరియు తల్లికి బిడ్డకు అనుబంధం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ కె. మంజుల, టి.రాధ, పి. విజయలక్ష్మి, సిహెచ్ తారకమ్మ, సువర్ణ, వరలక్ష్మి, ఏ.డబ్ల్యూ.టి ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రవేశాలకు స్పాట్ కౌన్సిలింగ్

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: మహాత్మ జ్యోతిభా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న జూనియర్ కళాశాలల్లో వివిధ గ్రూప్‌లలో మిగిలిన సీట్లకు తేది 09.8.2023 (బుధవారం) స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహిస్తున్నట్లు బి.సి. గురుకులాల ఆర్‌సిఓ ఉమ్మడి నల్లగొండ షకీన్ తెలిపారు. బాలుర జూనియర్ కళాశాల్లో యంపిసి, బైపిసి, సీఈసి మరియు యంఈసి గ్రూప్‌లలో ఖాళీలు ఉన్నాయి. బాలికల జూనియర్ కళాశాలల్లో బైపిసి గ్రూప్ యందు ఖాళీలు ఉన్నాయి. అడ్మిషన్ పొందగోరు విద్యార్థులు తేది 09.08.2023 బిసి గురుకుల నల్లగొండ న్యూ బాలికల పాఠశాల (రెడ్డి హాస్టల్) దేవరకొండ రోడ్, నల్లగొండ నందు ఉదయం 9 గంటలకు దరఖాస్తు చేసుకోగలరు. అడ్మిషన్ కోరు విద్యార్థులు మాత్రమే స్వయంగా సర్టిఫికేట్‌లతో హాజరుకాగలరు.

## జీవో 58, 59 కింద అర్హులకి పట్టాలు ఇవ్వాలని కలెకర్‌కు వినతి

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 7:



జీవో 58, 59 కింద ధరకాస్తు చేసుకున్న హాలియాలోని షిరిడీ సాయిపత్రాప్‌నగర్, గంగారెడ్డినగర్ ప్రజలకు అర్హులైన వారికి పట్టాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు ధరఖాస్తుదారులు సోమవారం వినతి పత్రం అందజేశారు. 2015 సంవత్సరంలో 122 మంది ధరఖాస్తు చేసుకున్నామని ప్రభుత్వం చెప్పిన విధంగా 25 శాతం డీడీ చెల్లించి తహసీల్దార్ కార్యాలయంలో అందజేశామని నేడెమె అన్‌లైన్‌లో పేర్లు కనిపించడం లేదంటూ అధికారులు, సమాదానం ఇస్తున్నట్లు వినతి పత్రంలో తెలిపారు. తక్షణమే విచారించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి పొదిల కృష్ణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు మజహార్ మొయినుద్దీన్, నామని సైదులు, కూరాకుల శ్రీను, జూపల్లి కోటేష్, జంపాల అనంద్, పాశం బంగారురెడ్డి, పెడెం లక్ష్మమ్మ, చిందె సాయి, అనుముల లక్ష్మమ్మ, మెగావత్ సోముల, కాతోజు ఎల్లయ్యచారి, అనుముల వెంకన్న, తన్నీరు మనీ, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ మృతి తీరని లోటు : గద్దపాటి

కట్టంగూర్, ఆగస్టు 7 ప్రభాతవార్త

ప్రజాగాయకుడు, యుద్ధనౌక గద్దర్ మృతి తీరని లోటని మాజీ రెఫరెండమ్ సర్పంచి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గద్దపాటి దానయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన కట్టంగూర్‌లో మాట్లాడుతూ గద్దర్ మరణవార్త విప్లవోద్యమకారులను, కళాకారులను, తెలంగాణ అభిమానులను తీవ్ర దిగ్ర్భాంతికి గురిచేసిందన్నారు. గద్దర్ తన జీవితాంతం ఆటా,పాటలతో విప్లవోద్యమానికి ఊపిరిలు ఉదారన్నారు. ఎన్నోపాటల ద్వారా తెలంగాణ ఉద్యమాన్ని రగిలించిన గొప్ప కళాకారుడు గద్దర్ అని దానయ్య కొనియాడారు. ఈ సందర భంగా గద్దర్‌తో తనకు పరిచయాన్ని గుర్తు చేసుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.

## పశు సంచార అంబులెన్స్‌ను తనిఖీ చేసిన ప్రాజెక్టు ముఖ్య నిర్వాహాధికారి

హాలియా, ప్రభాతవార్త.



అగస్టు 7: నాగార్జునసాగర్ నియోజకవర్గానికి కేటాయించిన పశు సంచార సేవల అంబులెన్స్‌ను రాష్ట్ర ప్రాజెక్టు ముఖ్య నిర్వాహణాధికారి డాక్టర్ బాలేష్ మిశ్రా సోమవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి మారుమూల ప్రాంత రైతులకు ఈ సేవలు అందుబాటులో ఉండాలని సూచించారు. అంబులెన్స్‌కి సంబందించిన రికార్డులు, వైద్య పరికరాలు, మందులను సమర్ధవంతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా మేనేజర్ అబ్దుల్ రహీం, అంబులెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నార్కట్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త



గ్రామపంచాయితీ పారిశుద్ధ్య సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి వారికి న్యాయం జరిగేలా చూడాలని నల్లగొండ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు పారిశుద్ధ్య కార్మికులు.తమ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వానికి తమ వినతిని వినిపించాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో నరుకుడబిందెల నర్సింహ్మా, చిక్కుల్ల రమేశ్, దండు లింగయ్య, ఉసిగ మల్లేశం, మంద పరశురాం, పూలమ్మ, యాదమ్మ, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

## పానగల్లు కళాశాలలో రిపోర్టు చేయాలి

నార్కట్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త

ఎంసెట్ 2023 ఇంజనీరింగ్ విభాగంలో మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఇంగనీరింగ్ కళాశాలలో సీటు పొందిన విద్యార్థినీ విద్యార్థులు ఈ నెల 9 నుండి పానగల్లు క్యాంపస్ కళాశాలలో సమర్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రేఖ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థులు మరియు తల్లిదండ్రులు గమనించి సమయంతోపు రిపోర్టు చేయాలని సూచించారు.మరిన్ని వివరాలకు , సందేహాల నివృత్తికి అధ్యాపకులు డా॥విజయ్ కుమార్ 9490565566, శివశంకర్ 9440167671లపై సంప్రదించాలని తెలిపారు.

## యాదవ మహాగర్జన వాల్ పోస్టర్ ఆవిష్కరణ

కేతేపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త:



సోమవారం కేతేపల్లి మండలంలో వాల్ పోస్టర్ ఆవిస్కరణ జరుపబడినది. కావున యాదవ సోదరులు అంతా ఐక్యతగా భారీ ఎత్తున వచ్చి నేడు హైద్రాబాద్‌లో ఇందిరాపార్క్‌లో జరగబోయే యాదవ మహాగర్జన జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నల్లగొండ తిరుగుడు రవియాదవ్ మన జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మేకల రాములు యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు శెట్టివంశీ మోహన్, మాజీ జెడ్పిటిసి జటంగి వెంకట నర్సయ్య యాదవ్, మాధవరం ఎంపిటిసి నోముల జనార్ధన్, కేతేపల్లి సర్పంచ్ జగన్ని ముత్తమ్మ, ఉప్పల స్వామి లింగయ్య యాదవ్, వీరబోయిన అబ్బాయి, ఎర్రయ్య, జటంగి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# సొంత ఖర్చులతో బ్రిడ్జికి మరమ్మత్తు

## రైతుల కష్టాలు తీర్చిన రమణారావు

పెగడపల్లి,ప్రభాతవార్త :


పెగడపల్లి మండలంలోని మద్దులపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాలతో బ్రిడ్జిలు కొట్టుకపోగా ఈ విషయాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దృష్టికి ఎంపిటిసి గుర్రం స్వాతి తిరుపతిరెడ్డి,సర్పంచ్ గుర్రం అనూష మల్లారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ లోక నిర్మల మల్లారెడ్డి,తీసుకెళ్లగా మంత్రికి విన్నవించుకోగా అక్కడే వున్నా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒరుగంటి అశోక్‌రావు స్పందించి తన సొంత ఖర్చులు వెచ్చించి కొట్టుకపోయిన రెండు బ్రిడ్జిలను మరమ్మత్తులు చేయించారు.రైతుల కష్టాలు తీర్చిన రమణారావుకు రైతులు,గ్రామ నాయ కులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కంబాల తిరుపతి,గుర్రం తిరుపతిరెడ్డి,మండల యూత్ అధ్యక్షులు సొల్లేటి సంతోష్,డైరెక్టర్లు



శ్రీనివాస్,ఎల్లయ్య,తిరుపతిరెడ్డి,మాజీ సర్పంచ్ ఎనుగు స్వామి,మాజీ ఉపసర్పంచ్ గణబోని నర్స య్య,లచ్చయ్య,వార్డు మెంబర్ జీవన్‌రెడ్డి,లో తిరుపతిరెడ్డి,సంజీవరెడ్డి,రాజేశం,యేసురత్నం,కొ మురయ్య,భూమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని సాతారాం గ్రామంలో ఎరువుల దుకాణాలలో వ్యవసాయాధికారి లావణ్య సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ వానకాలం పంటకు అవసరమగు ఎరువులు, పురుగు మందులు మండలంలోని అని ్న దుకాణాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు లైసెన్స్ అన్ని దుకాణాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు లైసెన్స్ ఉన్న దుకాణాల్లో ఎరువులు, పురుగులమందులు కొనుగోలు చేయాలన కొనుగోలు చేయు సమయంలో రైతులు తప్పనిసరిగా ఆధార్‌కార్డు తీసుకెళ్ళాలని తెలిపారు. డీలర్స్ ఎరువులు ఈపాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు చేపట్టాలన్నారు. ప్రతిరోజు తప్పనిసరిగా స్టాక్ బోర్ట్ స్టాక్ రిజిష్టర్‌లో రోజువారి అమ్మకాలు నమోదు చేయాలన్నారు.


## పశువులకు ఉచితంగా వ్యాధి నివారణ టీకాలు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని చౌలమద్ది గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆవులకు, గేదెలకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను అసిస్టెంట్ డైరెక్టర్ డా.బక్కయ్య ప్రారంభించారు.ఈ మేరకు డా.బక్కయ్య మాట్లాడుతూ వ్యాధి సోకిన పశువు నుండి ఇతర పశువులకు గాలి ద్వారా నీరు వస్తువుల ద్వారా సోకి జ్వరం చొంగ కారడం, పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గడం వంటి లక్షనాలు కనిపిస్తాయని వీటి నివారణకు టీకా పశువులకు టీకా వేయించాలని రైతులకు తెలిపారు.ఈ కార్య క్రమంలో రైతులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

మల్లాపూర్ మండలంలోని కొత్తదాంరాజ్‌పల్లి గ్రామంలో ఆవులు, గేదెలకు నట్టల గుళికలు, గాలికుంట వ్యాధి నివారణ టీకాలను సోమవారం వైద్యులు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరిత-కమలాకర్, ఎంపిపి సరోజన ఆదిరెడ్డి, మండల పశు వైద్యాధికారి డా.గంగాప్రసాద్, సిబ్బంది శ్రీనివాస్, గోపాల మిత్ర రవీంధర్, గ్రామ పెద్ద మనుషులు, పశువుల మండల నాయకులు, గేదెల కాపరులు, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, చందు రెడ్డి, హరీష్, తదితరులు పాల్గొన్నారు.



## మల్లాపూర్ లయన్స్‌క్లబ్‌కు అవార్డు అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :




మల్లాపూర్ లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పడిన కొద్ది కాలంలోనే విస ్తృతంగా సేవలు అందించినందుక గాను ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన లయన్స్‌క్లబ్ డిస్టిక్ క్యాబినేట్ ఇన్స్టాలేషన్ కార్యక్రమంలో భాగంగా లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ హనుమండ్ల రాజరెడ్డి చేతుల మీదుగా మల్లాపూర్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్, కార్యదర్శి తోట రాజరెడ్డి, కోశాధికారి ఈర్రి జైపాల్‌రెడ్డిలు అవార్డును సోమవారం అందుకున్నారు. ఇట్టి అవార్డు రావడానికి కృషి చేసిన ఆర్‌సి శివశ్రీనివాస్, జెడ్‌సి గంగుల మురళి, రిజియన్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, మల్లాపూర్ లయన్స్‌క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉమమహేశ్వర ఆలయంలో అన్నదానం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని కొత్తదాంరాజ్‌పలి ్ల గ్రామంలో ఉమా మహేశ్వర ఆలయంలో సోమవారం అన్నదాన కార్యక్రమంను ఘనంగా నిర్వహిం చారు. ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం దాతగా గజ్జి రాజరెడ్డి-లక్ష్మి దంపతులు నిలి చారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజాగాయకుడు గద్దర్ మృతి తీరని లోటు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ప్రజాగాయకుడు గద్దర్ మృతి తెలుగు ప్రజలకు తీరని లోటని ఆదర్శ మాల సంక్షేమ సంఘ అధ్యక్షుడు రాచమల్ల సురేష్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నైజాం దొరల పాలనలో భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం అంటూ దశాబ్దాల పాటు అడవి బాట పట్టి తన ఆటపాటలతో విప్లవ పంథాలను కొనసాగించిన ప్రజాయుద్ధనౌక గద్దర్ అని కొనియాడారు. అణగారిన వర్గాలను తన పాటలతో చైతన్య పరిచి పోరబాట పట్టించడమే కాకుండా రాజ్యహింసకు వ్యతిరేకంగా పోరాటం చేసి పాలక ప్రభుత్వాలకు సైతం తన పాటతో వణుకు పుట్టించిన విప్లవకారుడు గద్దర్ అని తెలంగాణ ప్రజలు, అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధికి పాటుపడిన గొప్పవ్యక్తి గద్దర్ అని పేర్కొన్నారు. దేశంలో చాలా రాష్ట్రాలకు పరిచయం అవసరం లేని వ్యక్తి గద్దర్ అని అటువంటి వ్యక్తి గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని తెలిపారు.

## గద్దర్ మృతికి సంతాపంగా విధులు బహిష్కరించిన న్యాయవాదులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

ప్రజాగాయకుడు గద్దర్ మృతికి సంతాపంగా మెట్‌పల్లి బార్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గద్దర్ చిత్రటానికి బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈమేరకు పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ గద్దర్ తెలుగు ప్రజల తరుపున చేసిన పోరాటం ఆలుపెరుగనిదని ఆయన తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పుడు విప్లవ పాటల రూపకంగా చిరస్మరణీయంగా నిలిచిపోతారాని కొనియాడారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తెడ్డు ఆనంద్, కంతి మోహన్‌రెడ్డి, రాజ్ మహ్మద్, స్రవంతి, మారుతి, శ్రీధర్, వెంకటస్వామి, రాంభూపాల్, ఆశోక్, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని చర్చి నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని వినతి

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి మండలం రామయ్యపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా చర్చి నిర్మించారని దీనిపై చర్యలు తీసుకోవాలని ధర్మపురి హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో రామయ్యపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శికి సోమవారం వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక సభ్యులు మాట్లాడుతూ కొందరు వ్యక్తులు అనుమతి లేకుండానే చర్చి నిర్మించడంతో పాటు చర్చికి సంబంధించిన కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.అనుమతి లేని చర్చి నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## గద్దర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

పెగడపల్లి,ప్రభాతవార్త :



గద్దర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇరుగురాల ఆనందం పిలుపునిచ్చారు.గద్దర్ అట్టడుగు ప్రజల అభివృద్ధికి కృషి చేస్తూ తనవు చాలించడం చాలా భాధాకరం అన్నారు.వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం పుంజుకోవడంలో,అట్టడుగు వర్గాలు దళితులు వెనుకబడిన తరగతుల అభ్యున్నత కోసం పోరాడిన వ్యక్తిని కొనియాడారు.దళితులు గిరిజనులకు రాజకీయ ప్రాధాన్యతను గురించి తన పాటల ద్వారా వివరించారు.సమాజిక న్యాయం గూర్చి పోరాడిన వ్యక్తి అన్నారు.ఆయన అడుగుజాడల్లో ఆయన వారసులుగా దళితులు,వెనుకబడిన తరగతుల వారు ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ముగింపు కార్యక్రమం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారో త్స వాలు ముగింపు కార్య క్రమం సోమ వారం అంగ న్వాడీ సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ పుట్టినబిడ్డకు వెంటనే ముర్రుపాలు పట్టించాలని,ముర్రుపాలలో రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తెలిపారు.బిడ్డ త్రాగడం వల్ల తల్లికి బ్రెస్ట్ క్యాన్స ర్,అండాశయ క్యాన్స ర్‌లు రావని,పరిశుభ్రమైన ఆహారం బిడ్డకు అందించాలని,బాలామృతం ద్వారా బిడ్డకుపోషణ అందించాలని తల్లులకు సూచించారు.అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాల కార్యక్రమం,ఆరు నెలలు దాటిన పిల్లలకు అన్నప్రసన్న కార్యక్రమం,అక్షరాభ్యాస కార్యక్రమం చేయించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత,ప్రధానోపాధ్యాయులు అశోక్,అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి,పద్మ,ఐకెపి సిఎ రమ,గర్భవతులు బాలింతలు,పిల్లలు,తల్లులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని గుట్ట రాజేశ్వర స్వామి ఆలయం గుట్ట ప్రక్కన, శివనగర్ కాలనీలో ఉన్న శివ గాయత్రి అనాథ పిల్లల, వృద్ధుల ఆశ్ర మంలో స్నేహి తులు,వృద్ధులతో ఆశ్రమ నిర్వహకులు సూరజ్ శివ్‌కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్స వం జరుపుకున్నారు.ఈ సందర్భంగా సూరజ్ శివ్ శంకర్ మాట్లాడుతూ నిజమైన స్నేహితులు కన్నీటి చుక్కలాంటి వారు,మనసు బాధగా ఉన్నప్పుడు స్నేహితులు బయటకు గుర్తు వస్తారని,స్నేహితులు చనిపోయినా స్నేహం చనిపోదని అన్నారు.ఈ సందర్భంగా స్నేహితులంతా కలిసి వృద్ధులకు అన్నదానం చేశారు.ప్రజాగాయకుడు గద్దర్ మరణానికి వారు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎలిమిల్ల సత్తయ్య,కప్పల చంద్రమౌళి,సామ ఉమాపతి,కస్తూరి రాధాకిషన్,ఎనుగుర్తి ప్రసాద్,మర్రిపెల్లి నర్స య్య-కమల దంపతులు పాల్గొన్నారు.

# అధైర్య పడకండి..రానున్నది కాంగ్రెస్ రాజ్యమే

## కార్యకర్తలకు శ్రీనుబాబు భరోస

రామగిరి-ప్రభాతవార్త



రాబోయే సాధరణ ఎన్నికల్లో అధికారం లోకి వచ్చేది కాంగ్రెస్ పార్టియేనని దుద్దిళ్ళ శ్రీనుబాబు కార్యకర్తలకు ధైర్యాన్ని ఇచ్చారు.రామగిరి మండలం సెంటినరికాలనిలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో శ్రీపాధ ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ రాజ్యం రాబోతుందని కార్యకర్తలు ఇప్పటినుంచే సైనికుడిలా పనిచేయాలని అన్నారు.మంథనిలో మరోసారి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు భారీ మెజారిటీతో గెలిచి రాష్ట్రంలో కీలక పాత్ర పోషిస్తారని కాబట్టి తమ నాయకుడి నాయకత్వంలో ప్రతి కార్యకర్త క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు.ఎవరూ అధైర్యపడకుండా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు దుద్దిళ్ళ కుటుంబం ఎళ్ళవేళలా అండగా ఉంటుందని శ్రీనుబాబు తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కంటికి కనబడని శత్రువులతో బయటకి కనబడని యుద్దం చేసే విధంగా పార్టీశ్రేణులు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలతో పాటు మంథని నియోజకవర్గ అభివృద్ది ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయండి

**- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులను ప్రభుత్వం ప్రకటించిన జీవో ప్రకారం వేతనాలు చెల్లించి, వారి శ్రమను గౌరవించాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింత కుంట విజయరమణా రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్ల పరిష్కారం కోరుతూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జెఏసి చేపట్టిన నిరవధిక సమ్మె పెద్దపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన నిరసన శిబిరాన్ని సోమవారం కాంగ్రెస్ పార్టీ బృందంతో సందర్శించి, సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఏలువాక రాజయ్య, మాజీ వైస్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, భూషణవేన సురేష్ గౌడ్, కదర్ల శ్రీనివాస్, ఆరె సంతోష్, బూతగడ్డ సంపత్, సయ్యుద్ మసర్త్, నెత్తెట్ల కుమార్, తూముల సుభాష్, తాండూరి శ్రీమాన్, ఎడెల్లి శంకర్, కారెంగుల రమేష్, కొమ్ము శ్రీనివాస్, బండ్ల శ్రీనివాస్, గంగుల వెంకటేష్, అర్కుటి సంతోష్, దొడ్డుపల్లి జగదీష్, నాంసాని శ్రీనివాస్, గన్నమనేని తిరుపతిరావు, దొడ్డుపల్లి తిరుపతి, నూగిల్ల వీరేశం, ఫసి, ఖాజా, మేరోజ్ తదితరులున్నారు.

## ఊషన్నపల్లె వాసికి ఎస్ఐ జాబ్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఊషన్నపల్లె గ్రామానికి చెందిన మేడిద సాయి కృష్ణ ఎస్సై జాబ్ కొట్టాడు. సాయి కృష్ణ తండ్రి మధు చిన్నప్పుడే చనిపోగా తల్లి సంగీత పెంచిపెద్ద చేసింది. బిటెక్ పూర్తి చేసిన సాయికృష్ణ సివిల్స రాసి మొదటి ప్రయత్నంలోనే ఎస్సైగా సెలక్షన్ కావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,సర్పంచ్ కొంకటి మల్లారెడ్డి,ఎంపిటిసి కదురు మానస సతీష్,గ్రామస్థులు స్నేహితులు సాయి కృష్ణ అభినందించిన వారిలో ఉన్నారు.

## టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వలస జోరు

ఎలిగేడు,ప్రభాతవార్త :



అధికార టిఆర్ఎస్ పార్టీకి షాక్ ఇస్తూ కాట్నపల్లికి చెందిన వార్డు సభ్యులు గాదే రమాదేవి రాజ రత్నాకర్ రెడ్డి,మేకల అనూష ప్రశాంత్,సుంకిశాల తిరుపతి రావు,పబ్బతి మల్లారెడ్డి, పూడి శ్రీధర్,మాతంగి రాయమల్లు , పొన్నాల స్వరూప,రాయల్లు శ్రీపతి, కిరణ్‌లతో పాటు 30 మంది కాంగ్రె పార్టీకి చెందిన వార్డు సభ్యులు సోమవారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట రమణారావు స్వగృహము శివపల్లిలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ ప్రజల్లో టిఆర్ఎస్ పార్టీ మీద నమ్మకం పోయినందుని కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు పెరిగిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అమలుకు నోచుకోని హామీలతో ప్రజల్ని మరోసారి మోసం చేయడానికి తాయిలాలు ప్రకటిస్తుందని ప్రజలు టిఆర్ఎస్ ను నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్‌రావు,కాంగ్రెస్ యువజన రాష్ట్ర కార్యదర్శి సంతోష్ రావులు పాల్గొన్నారు.

## లక్ష రూపాయల పథకంలో గౌడ్లను చేర్చాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం బీసీ కుల వృత్తిదారులకు లక్ష రూపాయల పథకంలో గౌడ్లను చేర్చాలని సోమవారం గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఎలిగేడు అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ జై.స్వర్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ రాష్ట్ర ఇంఛార్జి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు వీగోళం శంకర్‌గౌడ్,ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర న్యాయ సలహాదారుడు చీకటి సంతోష్,రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షుడు శారధ,యూత్ ప్రధాన కార్యదర్శి అనిల్,వేగోళం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు సదయ్యగౌడ్ లతో పాటు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ఆవులకు, గేదెలకు గాలికుంటూ వ్యాధులు రాకుండా ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలను అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి బూర్ల సింధుజ అన్నారు. సోమవారం ఎలిగేడు మండల కేంద్రంలో 252 ఆవులకు,గేదెలకు గాలికుంటు టీకాలతో పాటు నట్టల నివారణ టీకాలను వేసినట్లు పశువైద్యాధికారి ఝూన్సీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజనరసయ్య,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,గోపాలమిత్ర సమ్మెలతో పాటు రైతులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు విద్యార్థుల ఔదార్యం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీకి చెందిన ఎస్ఎస్‌వివిఎన్, మై చోటా స్కూల్ విద్యార్థులు ఔదార్యం చాటారు. గత జులై నెలలో కురిసిన భారీ వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగిన అపార నష్టాన్ని టివి ఛానల్‌లో చూసి చలించిన ఎస్ఎస్‌వివిఎన్, మై చోటా స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు తమ చిన్నారి చేతులతో 4 క్వింటాళ్ల బియ్యాన్ని సేకరించారు. వారు సేకరించిన బియ్యాన్ని 19వ డివిజన్ కార్పొరేటర్ తాళ్ల అమృత రాజయ్య చేతుల మీదుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మోరంచపల్లి నిర్వాసితులకు పంపించారు. ఆహార పదార్థాలను సేకరించిన చిన్నారులను కార్పొరేటర్ అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.సమ్మిరెడ్డి, డైరెక్టర్ మాధవరం శ్రీనివాస్, పవన్‌కుమార్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి పరిసర గ్రామం కేకేనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా తల్లి పాల ప్రాముఖ్యతపై సోమవారం బాలింతలకు, చంటి బిడ్డలకు అవగాహన కల్పించారు. తల్లి పాలు ఎప్పుడు ఇవ్వాలి, ఎలా ఇవ్వాలి, ఎంత వరకు ఇవ్వాలి, గర్భిణీ స్త్రీలు పాలు ఎక్కువగా రావడానికి తీసుకోవాల్సిన ఆహార పదార్థాలను వివరించారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మ, రామకోటి, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.




## ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారం చూపాలి

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త ః



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు,విజ్ఞప్తులకు సత్వర పరిష్కరం చేపాలని జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులను అదేశించారు.సోమవారం సమీకృత కార్యలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 62 దరఖాస్తులను కలెక్టర్ అనురాగ్ జయంతి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు పరిష్కరం కాకపోతే తగిన కారణాలు తెలియాజేయాలని అధికారులకు సూచించారు.సంబంధిత శాఖ అధికారులు సమస్య పరిష్కరం కోసం క్షేత్ర స్థాయిలో పరిశీలించి రికార్డు తయరుచేయాలని అన్నారు.పెండింగ్ దరఖాస్తులను వేంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ,వేములవాడ ఆర్‌డివో మధుసుదన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేతపై ఎస్‌టి రద్దు చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



చేనేతపై జీఎస్‌టిపై రద్దు చేయాలని కాంగ్రెస్ కరీంనగర్ మాజి పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం చేనేత దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో చేనేత విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా మాజి ఎంపి పొన్నం మాట్లాడుతూ చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అర్థిక భరోసా పథకాలను అందించాలని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు చేనేత వర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామిలు అమలు చేయడంలో పాటు అభ్యన్నతి కోసం తీసుకున్న నిర్ణయాల పట్ల ఒకసారి పున:సమీక్షించుకోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం చేనేతపై జిఎస్‌టి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రకటించిన మోగ టెక్స్‌టైల్స్ పార్క్ సిరిసిల్లలో ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వం చేనేత అభివృద్ధికి ఇచ్చిన హామిలు మాటలకు పరిమితం చేయకుండా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అది శ్రీనివాస్,మాజి జిల్ల అధ్యక్షుడు నాగు సత్యనారయణ, మహేందర్ రెడ్డి, సంగీతం శ్రీనివాస్, సూర దేవరాజ్,కాముని వనిత, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



గ్రామ పంచాయితి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిపి యునియన్ జిల్లా ప్రధాన కార్యాదర్శి అన్నల్ దాస్ గణేష్ అన్నారు.సోమవారం మంత్రి క్యాంప్ కార్యలయన్ని జిపి యునియన్ అధ్వర్యంలో ముట్టడి చేశారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయితి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మె 33వ రోజుకు చేరుకోవడం జరిగింది అన్నారు.రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయలను ముటడి చేయడం జరిగిందని అన్నారు.కార్మికుల సమస్యలు ఎమైన గొంతెమ్మ కోరికలు కావాంటు న్యాయంమైన కోరికలను కూడ ప్రభుత్వ కాలయాపాలన చేస్తుందని అన్నారు. అస్లెంబీ సమావేశాలలో సమస్యలపై చర్చించి పరిష్కరం చేయాలని అన్నారు. ఈ కార్యాక్రమంలో సిఐటియి ఉపాధ్యాక్షుడు మూషం రమేష్, కోడం రమణ, అజయ్, రాజశేఖర్, పద్మ, శ్రీనివాస్, రాజయ్య, కార్మికులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో కార్యాచరణ ప్రారంభిస్తాం: క్రిస్టోఫర్ తిలక్

## రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం పునరుద్ధరణ ప్రజాస్వామ్య విజయం: పొన్నం ప్రభాకర్




**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**
నగరంలోని ఇందిరా గార్డెన్స్‌లో సోమవారం ఏర్పాటు చేసిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐసీసీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ క్రిస్టోఫర్ తిలక్ కరీంనగర్ డిసిసి కార్యాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, రాజన్న సిరిసిల్ల డీసీసీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ తదితర నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. కేసీఆర్ గత ఎన్నికల హామీల్లో భాగంగా దళిత ముఖ్యమంత్రిని చేస్తానని, కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తానని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇస్తామని, రూ.లక్ష రుణమాఫీ చేస్తామని మోసం చేసి తెలంగాణ సమాజాన్ని మోసం చేశాడని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను నెరవేర్చే ప్రభుత్వమని, ఇందుకు నిదర్శనమే ఇటీవల కర్ణాటకలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ హామీల అమలు ప్రక్రియ ప్రారంభించిందని, కర్ణాటకలో మహిళలకు ఉచిత బస్సు, ప్రయాణం, రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్, పేద మహిళలకు రూ.2వేల ఆర్థిక సహాయం, తదితర అంశాలతో కూడిన గ్యారెంటీ కార్డులు అందజేయడం పాటు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, ఇక దేశమంతా కర్ణాటక తరహా కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం ప్రారంభం కానుందని, ఇందు కోసం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందించడంలో అధిష్ఠానం నిమగ్నమైందని, కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా సోమవారం కరీంనగర్ పట్టణంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని నిర్వహించుకొని కార్యాచరణ రూపొందించడం, కార్యక్రమాలు చేపట్టడం తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం పునరుద్ధరించడం పట్ల స్పందిస్తూ కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ పార్లమెంట్‌లు తిరిగి అడుగు పెట్టడం ఈ దేశ ప్రజల విజయంగా భావిస్తూ మేమంతా హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. అనంతరం కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశంలో క్రిస్టోఫర్ తిలక్ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. 7 రోజుల పాటు రోజుకు ఒక అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, నాయకులు పార్టీ కార్యక్రమాలు, ఇవ్వవలసిన సమాచారం పట్ల పూర్తి నిజాయితీ కనబరచాలని, మనల్ని మనం మోసం చేసుకోవద్దని ఆదేశించారు. ఈ సమావేశంలో పిసిసి కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ దొమ్మాటి సాంబయ్య, అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం, బల్మూరు వెంకట్, కేకే మహేందర్‌రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, మేనేని రోహిత్‌రావు, సంగీతం శ్రీనివాస్, చీటీ ఉమేష్‌రావు, పడాల రాహుల్, పులి ఆంజనేయులు గౌడ్, పత్తి కృష్ణారెడ్డి, మడుపు మోహన్, కర్ర సత్యప్రసన్న రెడ్డి, శ్రావణ్‌నాయక్, కొరివి అరుణ్‌కుమార్, వైద్యుల అంజన్‌కుమార్, సమద్ నవాబ్, రహమతుస్సేన్, చర్ల పద్మ, వెన్న రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గాయకుడు గద్దర్ ఆశయాలను కొనసాగిద్దాం

## శాతరాజు యాదగిరి

**మానకొండూర్, ప్రభాతవార్త:**
ప్రజా గాయకుడు గద్దర్ ఆశయాలను కొనసాగిద్దామని శాతరాజు యాదగిరి అన్నారు. సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ విగ్రహం వద్ద ప్రజాగాయకుడు, తెలంగాణ ఉద్యమనేత గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం పునరుద్ధరించడంతో గద్దర్ మరోసారి వెనుకబడిన కులాలు, నిమ్న కులాల ఉద్ధరణ ఉద్దేశంతో ఒక ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం తన మద్దతును తెలిపారన్నారు. దళిత పేదల అనుభవిస్తున్న కష్ట,నష్టాలను ఆయన బృందం కళ్లకు కట్టినట్లుగా పాటలు, నాటకాల రూపంలో తెలియజెప్పేవారని, ఆయన పాటలు వందలు, వేలు కాసెట్‌లుగా సీడీలుగా రికార్డ్ అయ్యి అత్యధికంగా అమ్ముడుపోయాయని గుర్తుచేశారు.



ప్రజా సమస్యలపై పోరాటం చేయడమే కాకుండా తనదైన పాటలతో అందరినీ కదిలించిన ప్రజాగాయకుడని, అమ్మ తెలంగాణమా ఆకలి కేకల కాలమా అంటూ పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న గానమా అంటూ తెలంగాణ ఉద్యమంలో తన గళంతో కోట్ల మందిని ఉత్తేజ పరిచారని తెలిపారు. ప్రజాగాయకుడు గద్దర్ మృతి బాధాకరమని సంతాపం వ్యక్తంచేశారు.

# నిర్దేశించిన ప్రభుత్వ పథకాల లక్ష్యాలను పూర్తి చేయాలి




## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**
నిర్దేశించిన మేరకు ప్రభుత్వ పథకాల లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి తెలంగాణకు హరితహారం, గృహలక్ష్మి, ఇంటి పట్టాల పంపిణీ, జీవో 59, నోటరీ భూముల క్రమబద్ధీకరణ, బిసి, మైనారిటీలకు లక్ష ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణీ, దళిత బంధు వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈవీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు అరుణశ్రీ, శ్యాంప్రసాద్ లాల్‌తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. స్వాతంత్రదినోత్సవం సందర్భంగా జిల్లాకు 2లక్షల 2వేల లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాల గుర్తింపు, గుంతల తవ్వకం చేపట్టాలని అన్నారు. ప్రతి వారం జిల్లాలో 100 గొర్రెల యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. బిసి కుల వృత్తులకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించి ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గానికి 300 చొప్పున ఎంపిక చేసిన లబ్దిదారులకు ఆగస్టు 10లోపు చెక్కుల పంపిణీ చేయాలని అన్నారు. గృహలక్ష్మి పథకం కింద జిల్లాలో ప్రతీ తహశీల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రు ఏర్పాటు చేసి ఆగస్టు 10 వరకు దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. రెండవ దశలో ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గానికి 1100 మంది లబ్ధిదారులకు దళిత బంధు పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, జిల్లాలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో దళిత బంధు లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు. సోషల్ వెల్ఫేర్ పరిధిలో ఇంటి పట్టాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు 59 కింద క్రమబద్ధీకరణ కోసం ఎంపికైన లబ్ధిదారుల నుంచి రుసుము వసూలు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీధర్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మద్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, జిల్లా బిసి అధికారి రంగారెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా సహకార అధికారి మైకేల్ బోస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ తదితరులున్నారు.

# అల్ఫోర్స్ ఆధ్వర్యంలో చేనేతకు చేయూత



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:**
అల్ఫోర్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి పాఠశాలలోని 6వ తరగతి విద్యార్థులు జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తపల్లిలోని మరమగ్గాల క్షేత్ర పర్యటనకు బయలుదేరే ముందు వారితో ముచ్చటించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో చేనేత కార్మికులకు ప్రత్యేక గుర్తింపు ఉన్నదని, వారు కృషి చేసే విధానం చాలా స్ఫూర్తిదాయకమని చెప్పారు. వారు చేసే కృషికి, అత్యుత్తమ కార్యసాధనను నిర్వర్తిస్తున్న వారికి విద్యార్థులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు కూడా చేనేత వస్త్రాల ప్రాముఖ్యతను తెలుసుకొని వాటిని తప్పనిసరిగా వారానికి ఒక్కసారి విధిగా ధరించాలని చెప్పారు. క్షేత్ర పర్యటనలో భాగంగా విద్యార్థులు పలు ఆసక్తికరమైన విషయాలను వారి నుండి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా నేత వేసే విధానాన్ని మీద చూపెట్టి ఆసక్తిని పెంచారు. ఈ కార్యక్రమంలో సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు గద్దర్ మరణం తీరని లోటు

## పోలాడి రామారావు



**కరీంనగర్‌టౌన్ ప్రభాతవార్త:**
ఒసి సమాఖ్య ఐకాస కార్యాలయంలో సోమవారం ఒసి, రైతు, ప్రజా సంఘాల ఐకాస నాయకులు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పోలాడి రామారావు మాట్లాడుతూ.. ప్రజా యుద్ధ నౌక, బడుగు బలహీన వర్గాల విప్లవ స్ఫూర్తి, ప్రజాగాయకుడు గద్దర్ మరణం ప్రజానీకానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని రైతు, ప్రజా సంఘాల నాయకుడు పోలాడి రామారావు అన్నారు. ఆయన ఆశయాలను, లక్ష్యించిన గమ్యాన్ని మన మందరం ఆచరించడమే ఆయనకు నిజమైన నివాళి అని రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకాస నాయకులు పెంద్యాల కేశవరెడ్డి, చెన్నమనేని పురుషోత్తమరావు, జైపాల్‌రెడ్డి, రాంరెడ్డి, స్వామిరెడ్డి, నర్సింహారెడ్డి, రాజిరెడ్డి, బుస్సా శ్రీనివాస్, రవీందర్ రావు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చెప్పినవన్నీ అబద్ధపు హామీలే

## ప్రజల్ని తప్పుదోవ పట్టించి మరోసారి ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు ప్రయత్నం

**వేములవాడ ప్రభాతవార్త:**
ఎమ్మెల్యే మీడియా సమావేశంలో చెప్పినవన్నీ అబద్ధపు హామీలేనని వేములవాడ 24వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అన్నారం ఉమారాణి శ్రీనివాస్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో మరోసారి లబ్ధి పొందేందుకు ఎమ్మెల్యే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దాదాపు పది సంవత్సరాల నుండి ఇవ్వని డబుల్‌బెడ్‌రూమ్



ఇండ్లు మూడు నెలలలో ఎలా ఇస్తారని ప్రశ్నించారు. కల్లబొల్లి మాటలు చెప్పి, పేద ప్రజలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టం వచ్చినట్లుగా నోటికి వచ్చినటువంటి అన్ని ఉచితంగా హామీలు ఇస్తూ మరోసారి ప్రజలను మభ్యపెడుతున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మీడియా సమావేశం హరికథలాగా ఉందని ఎద్దేవా చేశారు.

# జగిత్యాల వార్త

## గద్దర్‌కు సీనియర్ సిటిజన్స్ ఘన నివాళులు

జగిత్యాల,ప్రభాతవార్త :



ప్రజాయుద్ధ నౌక,తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రజాగాయకుడు గద్దర్ మృతి పట్ల తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్, పెన్షనర్ల అసోసియేషన్స్ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో సంఘాల ప్రతినిధులు సోమవారం అంబేద్కర్‌విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ గద్దర్ అంత్యక్రియలు అధికార లాంఛనాలతో జరుపాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశించడం ఆయనకు సరైన గౌరవమిచ్చినట్లయ్యిందన్నారు. అమ్మా తెలంగాణమా అంటూ చేసిన ఆకలి కేకలు గానంతో తెలంగాణలో ఊరూరా ఉద్యమాన్ని ఉరకలెత్తించిన తొలితర ప్రజాగాయకుడు గద్దర్ ఆ మర్లపడ్డ గానం యుగాంతం వరకు మరపు రాని గానంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు పోతాంశెట్టి సతీష్‌రాజు, జిల్లా ఉపాధ్యాక్షులు వెలుముల ప్రకాష్‌రావు, ఎండి యాకూబ్, పెన్షనర్ల జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, నాయకులు సయ్యద్ యూసుఫ్, పుల్లూరి సత్యనారాయణ, ఎక్బాల్, జంగిలి రామానందం, మెతె గంగారాం, మానాల కిషన్, సీనియర్ సిటిజన్స్ పెన్షనర్లు తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## తపాల శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఉచిత పంపిణీ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఆజాదీ కా అమృత్ మహో త్సవ్‌లో భాగంగా జగిత్యాల జిల్లా పరిధిలోని అన్ని తపాలా కార్యాలయాల్లో జాతీయ జెండా లను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు జగిత్యాల ఈస్ట్ సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెం డెంట్ జి.కిరణ్, జగిత్యాల వెస్ట్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ పి.శ్రవణ్ సోమ వారం తెలిపారు. జాతీయ జెండాను జగిత్యాల జిల్లా పరిదిలోని అన్ని తపాలా కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. రూ. 25 చెల్లించి పోస్టు ఆఫీసులో కొనుగోలు చేయవచ్చు అని తెలిపారు. ఆగస్టు 12 తేది వరకు వెబ్‌సైట్ ద్వారా కూడా ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసుకోవచ్చు అని తెలిపారు. ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్నవారికి పోస్ట్‌మాన్ ద్వారా డెలివరీ అందిస్తామని తెలియజేశారు. ఈ సదవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## సాహితీస్నేహ యాత్రలో జగిత్యాల కవులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

సాహతీగౌతమి కరీంనగర్ ఆధ్వర్యంలో చేపట్టిన సాహితీ స్నేహ యాత్రలో భాగంగా దాదాపు 200ల మంది కవులు, రచయిత్రులు భాగవతం రచించిన పోతన గ్రామమైన బమ్మెర, సోమన జన్మస్థ లమైన పాలకుర్తిలను సందర్శించారు. ఈ సాహితీ యాత్రలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ బి.వి.శ్యాం ప్రసాద్‌లాల్ నంది శ్రీనివాస్ గార్లతో జగిత్యాల కవులు ఎ,రాజమౌళి, అయిత అనిత, మహేశ్వర శర్మ, లక్ష్మణ్, రంగ శ్రీనివాస్, నూజెట్టి రవీంద్రనాథ్, యం.సవిత, యం.భూలక్ష్మి, యం. భాగ్యలక్ష్మి, ై.స.సవిత, బి.మంజుల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మన కవుల గూర్చి నేటితరానికి తెలియజేయాల్సి న అవసరం ఉందని సాహితీవేత్తలు అన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రానికి చెందిన మోతే రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబానికి మండల ముదిరాజ్ సంఘం సోమవారం 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. మండల ముదిరాజ్ సంఘం సభ్యులు మృతి చెందిన ప్రతి సంఘ సభ్యుని కుటుంబానికి బియ్యాన్ని వితరణ చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తుపాకుల రవి, నాయకులు పిట్టల బాబు తదితరులున్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో గద్దర్ కీలకపాత్ర

### ప్రజావిప్లవ కెరటం గద్దర్‌కు కాంగ్రెస్ శ్రేణుల నివాళి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో పాల్గొని తన ఆట, పాటలతో ప్రజలను చైతన్యం చేసి రాష్ట్ర సాధనలో ప్రజాయుద్ధ నౌక గద్దర్ కీలకపాత్ర పోషించారని టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు గిరి నాగభూషణం, బండ శంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డిలు కొనియాడారు. ప్రజా గాయకుడు గద్దర్ మృతికి సంతాపంగా సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్‌లేని లోటు పూడ్చలేనిదని, తెలంగాణ ఉద్యమంలో తన ఆట పాటలతో ఉద్యమానికి ఊపిరిపోసి, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించా రన్నారు. జగిత్యాలతో గద్దర్‌కు అవినాభావ సంబంధం ఉందన్నారు.ై ఎత్తందారుల, దొరల పాలనకు వ్యతిరేకంగా 1978, సెప్టెంబర్ 9న జగిత్యాలలో జరిగిన జగిత్యాల జైత్రయాత్రలో తన ఆట, పాటలతో ఉద్యమానికి స్పూర్తినింపారని గుర్తు చేసుకున్నారు. పీడిత, తాడిత ప్రజల పక్షాన తన పాటలతో అండగా నిలిచారని, ప్రజాస్వామ్య తెలంగాణ కోసం పాటుపడ్డారని పేర్కొన్నారు. గద్దర్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని చెబుతూ, కాంగ్రెస్ ఆగ్రనేత రాహుల్‌గాంధీ పాల్గొన్న ఖమ్మం బహిరంగ సభలో గద్దర్ పాల్గొని, తన ఆట, పాటలతో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల్లో ఉత్తేజం నింపారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మధు, పులి రామ్, మెయిజోద్దీన్, పిప గంగాధర్, అజార్, చాంద్‌పాషా, మన్సూర్, నేహాల్, ఎలిగేటి నర్సయ్య, అల్లాల రమేష్‌రావు, చిట్ల అంజన్న, బొల్లి శేఖర్, నాంచారి రాజు, హబీబ్, పెద్దులు, రాజేంధర్, క్యాతం రాములు, చిట్ల లత, దివాకర్, లక్ష్మణ్, చెట్టె భార్గవ్, జుంబర్తి కిశోర్, కోండ్ర రాజేష్, బోగ సందీప్, రాగుల ప్రదీప్, గిరిధర్, అసీం సావన్, శ్రీపాద సంతోష్, నాగేంద్ర, అర్బాబ్, నదీం, అతాహుల్లా షరీఫ్, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

# తొలిమెట్టుతో విద్యార్ధులకు గుణాత్మక విద్య

### జిల్లా సెక్టోరల్ అధికారి సత్యనారాయణ

వెల్గటూర్,ప్రభాతవార్త :



తొలిమెట్టు కార్యక్రమం ద్వారా విద్యార్థులలో ప్రాథమిక స్థాయిలో సరైన మౌలిక బాషా గణిత సామార్థ్యాలు సాధించి తద్వారా గుణాత్మక విద్యను అందించే అవకాశం ఉందని సమగ్ర శిక్ష జిల్లా సెక్టోరల్ అధికారి సిహెచ్ సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా ఎండపల్లి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఆంగ్లం శిక్షణ శిబిరంలో ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తరగతికి తగిన సామార్థ్యాలను విద్యార్ధుల్లో పెంపొందించేందుకు ఈకార్యక్రమాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఉపాద్యాయులు సమర్థవం తంగా అమలు చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు వారాంతంలో మూల్యాంకనం చేయడం వల్ల విద్యార్థుల లోపాలను గుర్తించి తద్వారా వాటిని సరిదిద్దడం వల్ల ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయన్నారు. పాఠ్యాంశాల సిలబస్ ప్రకారమే ఈ బోధన సాగుతుందని పేర్కొన్నారు. ఉపాద్యాయులు తగిన పాఠ్య ప్రణాళికల రూపొందించుకొని అభ్యసన సామార్థ్యాలను సాధించేలా అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో శిక్షణకోర్సు డైరెక్టర్ మండల విద్యాధికారి బత్తుల భూమయ్య ,మండల నోడల్ అధికారి ఎం.లచ్చయ్య, సహాయ కోర్స్ డైరెక్టర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్లు బి.శ్రీదేవి, ప్రవీణ్, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులను ఆదుకోవాలి



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో చేనేత కార్మికులను శాలువాలతో సత్కరించారు. 1905 ఆగస్టు 7న గాంధీజి విదేశీ వస్త్రాల బహి ష్కరణ చేపట్టిన రోజు, అదేవిధంగా 2008 లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మె ల్సీ రాపోలు ఆనంద భా స్కర్ చేనే త కార్మికుల జీవితాలపై అధ్యయనంచేసి, 2008 ఆగస్టు 7న రవీంద్రభారతిలో చేనేత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్సార్ పాల్గొనడం జరిగింది. యూపిఏ పాలనలోని కేంద్ర ప్రభుత్వం రాపోలు భాస్కర్‌ను రాజ్యసభకు ఎంపిక చేసింది. అప్పుడు ఢిల్లీలో కూడా 2012లో జాతీయ చేనేత దినోత్సవ ఉత్సవాలను నిర్వహిం చారు. చేనేత వస్త్రాలకు ప్రసిద్ది గాంచిన సిరిసిల్ల, అగ్గిపెట్టెలో ఇమిడే పట్టుచీరను తయారు చేసి, ప్రపంచ రికార్డు సాధించిన ఘనత చేనేత కార్మికులది. చేనేత కార్మికులను ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నది. ఈ కార్యక్రమంలో గిరినాగభూషణం, బండ శంకర్, తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఆకుబత్తిని శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ఎలిగేటి నర్సయ్య, వీరబత్తిని శ్రీనివాస్, పిఎ గంగాధర్, కోర్టు శ్రీను, వాస శంకర్, బోగ రాజు, అలిషా దయాకర్, బాస ప్రకాష్, చాంద్ పాషా, చిట్ల లత అంజన్న, బొల్లి శేఖర్, రాజేంధర్, క్యాతం రాములు, ఎలుగందుల లక్ష్మణ్, భార్గవ్, జుంబర్తి కిశోర్, కోండ్ర రాజేష్, బోగ సందీప్, రాగులు ప్రదీప్, గిరిధర్, హబీబ్, ఆసీం, సావన్, శ్రీపాద, సంతోష్, నాగేంధ్ర, అర్బాబ్, నదీం, అతాహుల్లా షరీఫ్ రోహిత్ పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో ఘనంగా చేనేత కార్మికుల దినోత్సవం వేడుకలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో సోమవారం ఘనంగా చేనేత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి, చందోళి, రాపెల్లి, వెనుగుమట్ల, రాఘవపట్నం గ్రామాలలో చేనేత కార్మికుల దినోత్సవం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మార్కాండేయ, నేత కార్మికుల చిత్ర పటాలకు పుష్పాభిషేకం చేశారు. అనంతరం గొల్లపల్లి పట్టణ అధ్యక్షుడు చౌటపల్లి తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి అంకం భూమయ్య మాట్లాడుతూ చేనేత కార్మికులకు పూర్తిస్థాయి సబ్సిడీపై మరమగ్గాలు అందించాలని అలాగే సాధారణ ప్రమాదభీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోశాధికారి అందె లక్ష్మణ్, అంకం లింబాద్రి, ఉపాధ్యాక్షులు ఎలగం దుల శంకర్, గౌరవాధ్యాక్షులు గాజంగి సత్తయ్య, సలహాదారులు గూడూర్ రాజన్న, యూత్ అధ్యక్షులు అంకం రవి, అంకం లక్ష్మిపతి, సామల వీరస్వామి, జడల సమ్మయ్య, గుండేటి సత్య నారాయణ, చౌటపల్లి రమేష్, ఆడెపు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం షాపుల టెండర్ కు దరఖాస్తుల ఆహ్వానం

- దరఖాస్తులకు మొదలైన సందడి... చివరి తేది ఆగస్టు 18
- జమ్మికుంట ఎక్సైజ్ సిఐ ఎండి. అక్తర్ హుస్సేన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జమ్మికుంట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 2023 - 25 సంవత్సరానికి గాను మద్యం షాపుల టెండర్ కొరకు నోటిఫికేషన్ విడుదలైందని ఎవరైనా మద్యం షాపుల కొరకు దరఖాస్తు చేసుకోవాలనుకునేవారు ఆగస్టు 18వ తేది లోపల దరఖాస్తు చేసుకోవాలని జమ్మికుంట ఎక్సైజ్ సిఐ ఎండి. అక్తర్ హుస్సేన్ సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా సిఐ అక్తర్ హుస్సేన్ మాట్లాడుతూ.... జమ్మికుంట ఎక్సైజ్ పరిధిలోని మొత్తం 16 మద్యం దుకాణాలకు టెండర్లను ఆహ్వానిస్తున్నామని అందులో నాలుగు మద్యం షాపులు ఎస్సిలకు కేటాయించగా, మూడు మద్యం షాపులు గౌడ కులస్తులకు కేటాయించడం జరిగిందని, మిగతా 9 మద్యం షాపులను ఒపెన్ కేటగిరికి చెందినవారు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. మద్యం షాపులకు దరఖాస్తు చేసుకునేవారు రెండు లక్షల రూపాయల డిడి తీసి ఈనెల 18వ తేది లోపు కరీంనగర్ అర్బన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నందు రెండు లక్షల రూపాయల డిడిని దరఖాస్తు ఫారంతో జతపరిచి దరఖాస్తు ను సమర్పించాలని ఆయన తెలిపారు. రెండు లక్షలను తిరిగి ఇవ్వబడవని, ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులు అయినా చేసుకోవచ్చని వారు తెలిపారు. సర్కిల్ పరిధిలో 16 మద్యం దుకాణాలను కేటాయించగా జమ్మికుంట పట్టణంలో నాగంపేట గ్రామంలో ఒకటి, కేటాయించినట్లు అలాగే వీణవంక మండలంలో నాలుగు కేటాయించినట్లు అందులో రెండు వీణవంక, రెండు చల్లూరు గ్రామంలో కేటాయించామని అలాగే ఇల్లందకుంట మండల కేంద్రానికి రెండు మద్యం దుకాణాలను కేటాయించినట్లు సిఐ తెలిపారు. మద్యం టెండర్లను ఆగస్టు 21వ తేదిన కరీంనగర్ లోని కలెక్టర్ ఆడిటోరియంలో కలెక్టర్ ఆధ్వర్యంలో టెండర్లు ఓపెన్ చేస్తారని వేలంపాటలో మద్యం దుకాణం పొందిన వారు ఆగస్టు 22న తేది లోపల మొదటి వాయిదా చెల్లించాల్సి ఉంటుందని, టెండర్ల ఓపెనింగ్ ఈనెల 21న ఉదయం 11 గంటలకు కలెక్టర్ సమావేశ మందిరంలో మొదలవుతుందని ఆసక్తి కలవారు దరఖాస్తు చేసుకోవచ్చని, ఇంకేమైనా సందేహాలు ఉన్న సమాచారం కావాలన్నా జమ్మికుంట ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అక్తర్ హుస్సేన్ ఫోన్ నెంబర్ 8712658812 నందు సంప్రదించాలని, సెలవు దినాల్లో కార్యాలయంలో ఎవరు ఉండరని, కాబట్టి పని దినాలలో రావాలని ఆయన కోరారు.




## గద్దర్ మృతి తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు

జమ్మికుంట, ప్రభాత వార్త:



ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతి తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ అన్నారు. జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పుప్పాల శైలజ రాజారామ్ ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక, ప్రజా గాయకుడు గద్దర్ చిత్రపటానికి జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ మలిదశ ఉద్యమంలో గద్దర్ గొంతుక ఒక విప్లవ గొంతుక, ఒక విప్లవ శంఖాన్ని పూరించి రాష్ట్ర సాధన కోసం కవులు, కళాకారులను ఏకం చేసిన గొప్ప గాయకుడని వారు గుర్తు చేశారు. గద్దర్ విద్యార్థి దశలోనే సమాజంలో జరుగుతున్న అన్యాయాలను గ్రహించి ప్రజా పోరాటాలతోనే సమ సమాజం ఏర్పడుతుందని భావించిన గొప్ప విప్లవవాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ సర్పంచ్ పుప్పాల శైలజ రాజారాం, అరవింద్, క్రాంతి, మధు, నరేష్, రవి, రాములు, ప్రశాంత్, శ్రీకాంత్, సాయి కుమార్, మనోహార్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకార్మికులకు మద్దతు తెలిపిన ఫోరం జిల్లా అధ్యక్షులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో గత 33 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ సంఘీభావం తెలిపి గద్దర్ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామపంచాయతీ కార్మికులు కోరికలు న్యాయమైనవని, వారు చేస్తున్న సమ్మెకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున వారికి పూర్తి మద్దతు ఇస్తూ వారు చేస్తున్న సమ్మె సరైందని, వారికి కేసీఆర్ ఉద్యోగ భద్రత కల్పించి వారికి సరైన వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రజా గాయకుడు గద్దర్ ను ప్రజలు మర్చిపోరని, వారి వారి ఉద్యమం వారి పాటలు ప్రజలలో స్థిరస్థాయిగా నిలుస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్, రామునేని స్వామి, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## పోత్కపల్లిలో గ్రామపంచాయతీ కార్మికుల రాస్తారోకో

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర కమిటి జేఏసి పిలుపు మేరకు పోత్కపల్లి లోని రైల్వే సెకండ్ గేట్ నుండి ర్యాలీగా బయలుదేరి ప్రధాన కూడలి వద్ద సుల్తానాబాద్, జమ్మికుంట ప్రధాన రహదారిపై కార్మికులు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామపంచాయతీ కార్మికులు మాట్లాడుతూ... సిఎం కేసీఆర్ స్వయంగా నిండు అసెంబ్లీలో గ్రామపంచాయతీ కార్మికులవి గొంతెమ్మ కోరికలు అనడంతో ఆగ్రహించిన కార్మికులు సోమవారం రహదారులపై రాస్తారోకో చేసి నిరసనను చేశామని, మా న్యాయమైన కోరికలు నెరవేర్చాలని మేము చేస్తున్న పనికి సరైన వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు బాపు నాగయ్య, చిటికేసి ప్రభాకర్, ఆకుల నరేష్, ఉల్లెంగుల పవన్, రంజిత్, లవన్, శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## తాపీ మేస్త్రీ బిడ్డ మానసకు ఎస్ఐ జాబ్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని శానగొండ గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మిక సోదరులు, ఓదెల మండల కార్యవర్గ సభ్యులు, తాపీ కార్మికుడు మోటం సారయ్య రోజువారి కూలి పనిచేస్తూ తన కూతురు మానస ను సాధివించాడు. ఆదివారం తెలంగాణ రాష్ట్రం ప్రకటించిన ఎస్ఐ ఫలితాలలో సారయ్య కూతురు మానస సివిల్ ఎస్ఐ గా ర్యాంకు సాధించింది. ప్రతిభ సాధించడానికి పేదరికం అడ్డురాదని నిరూపించిన మానసకు గ్రామస్తులు, భవన కార్మికులు, కుల బాంధవులు అభినందనలు తెలిపారు.

## గద్దర్ కు ఘన నివాళులు

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండల కేంద్రంలో సోమవారం సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు, యుద్ధ నౌక గద్దర్ కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ... ఎర్రజెండాను ఎరుపెక్కించిన విప్లవాల యుద్ధనౌక, చీమలదండు కదిలినై పాముల గుండెల్లో అందిరినై అంటూ గొంతు ఎత్తి గర్జించి పాడి నెమలి పింఛం వలె ఆటలాడిన గద్దర్ అన్నకు లాల్ సలాం అంటూ విప్లవ జోహర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కన్నం సదానందం, కార్యవర్గ సభ్యుడు తాడవేణి రవి, గద్దర్ అభిమానులు గోదారి, లక్ష్మణ్, వంగ బిక్షపతి, దుర్గం మారుతి, బూర్ల మొగిళి, తాళ్ళపల్లి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

వీణవంక, ప్రభాత వార్త:



చేనేత రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆప్కో రాష్ట్ర డైరెక్టర్ అడిగొప్పుల సత్యనారాయణ అన్నారు. చేనేత దినోత్సవం సందర్భంగా డిసిసి బ్యాంక్ ద్వారా చేనేత కార్మికులు తీసుకున్న రుణాలకు పావులా వడ్డీ రుణాలకు సంబంధించి రూ. 2 కోట్ల 98 లక్షల 24వేల 311 ల చెక్కును చేనేత కార్మికులకు మంత్రి కేటిఆర్ సోమవారం హైదరాబాద్ లో అందజేశారు. చేనేత కార్మికుల కోసం నిర్మిస్తున్న భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమానికి పాటుపడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఉపేందర్, ఊటూరు చేనేత సహకార సంఘం అధ్యక్షులు రామచంద్రం, కోర్కల్, వీణవంక చేనేత కార్మికులు రాణి, రాధ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ఎన్. శ్రీధర్‌ను కలిసిన సర్పంచుల ఫోరం అధ్యక్షులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలానికి నూతనంగా వచ్చిన పోత్కపల్లి ఎస్ఐ ఎన్. శ్రీధర్ ను సోమవారం ఓదెల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, గుండేటి శ్రీనివాస్ లు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారితో గ్రామాలలో శాంతి భద్రతలపై చర్చించారు.

## కొనసాగుతున్న జీపి కార్మికుల సమ్మె

జమ్మికుంట, ప్రభాత వార్త:



తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ జీపి కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారం 33వ రోజుకు చేరుకుంది. జమ్మికుంట మండల తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికులు జేఏసిగా ఏర్పడి చేస్తున్న సమ్మె 33వ రోజుకు చేరుకుంది. జేఏసి పిలుపు మేరకు హుజూరాబాద్ డివిజన్ లో పట్టణ అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. సుమారు రెండు గంటల పాటు వాహనాలు ఎక్కడిక్కడ నిలిచిపోయాయి. వారి న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం నెరవేర్చే వరకు సమ్మెను విరమించే ప్రసక్తే లేదని జీపి కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యదర్శి రవీందర్ రావు, సారయ్య, స్వామి, కుమార్, మధునయ్య, తిరుపతి, రవి, సతీష్, ఉమా, మానస, వనిత, హాలిమా, గ్రామపంచాయతీ కార్మికులు సుమారు 60 మంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో రంగుల దుకాణం వద్ద జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఓదెల మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా సంఘం ముఖ్య సలహాదారులు చీకట్ల మొండయ్య, మండల సంఘం అధ్యక్షులు పరుష రమేష్ నాయకత్వంలో పద్మశాలీలు రంగుల దుకాణం వద్ద మార్కండేయ స్వామికి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం గ్రామంలో చేనేత కార్మికులుగా పనిచేస్తున్న పలువురిని శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పరుష రమేష్, జిల్లా ముఖ్య సలహాదారులు చీకట్ల మొండయ్య, జిల్లా కార్యదర్శి ఆడెపు చంద్రమౌళి, రూపు నారాయణ పేట సర్పంచ్ అంకం రమేష్, ఓదెల మండల ప్రధాన కార్యదర్శి తాటికొండ రామచంద్రం, ఓదెల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు , మెరుగు భీష్మాచారి, మెరుగు సారంగం, క్యాతం రాజేంద్ర ప్రసాద్, క్యాతం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పరికె శ్రీనివాస్, రమేష్, సదానందం, గజ్జెల్లి సాయిలు, రాజేశం, శ్రీనివాస్, కుమార్, శ్రీనివాస్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.


ప్రజావాణి దరఖాస్తులను అధికారులు

సకాలంలో పరిష్కరించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్లు అరుణ శ్రీ, శ్యాం ప్రసాద్ లాల్‌లు తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు అరుణ శ్రీ, శ్యాంప్రసాద్ లాల్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి ప్రజల ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా అర్జీదారుని సమస్యలను సకాలంలో పరిష్కరించాలని, ఒకసారి ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుదారులు మరోసారి రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజలు తదితరులున్నారు.

# చేనేత బంధు ప్రకటించాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించు కొని సోమవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్‌లో చేనేత సహకార సంఘం వద్ద పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు యాదగిరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి, చేనేత దినోత్సవ వేడుకలను కార్మికులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్‌లు మాట్లా డుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేనేత సహకార సంఘాలను విస్మరిస్తోం దని అన్నారు. చేనేత బీమా కంటే బ్రతికు న్నప్పుడు నేత కార్మికులను ఆదుకునేందుకు చేనేత బంధు ప్రకటించాలని, కేంద్రం చేనేత వస్తువులపై జిఎస్‌టిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుల్తానాబాద్ సహకార సంఘాన్ని అభివృద్ధి పరిచి, కార్మికులకు ఉపాధి కల్పించాలని అధికారులకు, స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేకు విన్నవించిన గానీ ఇంత వరకు స్పందించడం లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ నెల 13న కోరుట్లలో నిర్వహించనున్న పద్మశాలి రాజకీయ యుద్ధభేరి సభ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం



నాయకులు వలస నీలయ్య, గుండ మురళీ, సామల హరికృష్ణ, గాదాసు రవి, పెగడ పర్శ రాములు, సామల రాజేంద్ర ప్రసాద్, పెగడ చందు, వలస భాస్కర్, మెరుగు వెంకటేష్, ఎలిగేటి రమేష్, కామని వెంకట రమణ, పెగడ శ్యాంసుందర్, సుంకే మహేష్, వల్స రాజమౌళి, నల్ల పోచమల్లు, నల్ల రాజమౌళి, బత్తుల దామోదర్, చిలగాని సందీప్, లక్ష్మి, భారతి, చేనేత కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

# గృహ లక్ష్మి పథకానికి బారులు తీరిన ప్రజలు ...ఇబ్బందులు ఎదుర్కొన్న మహిళలు

చందుర్తి, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహలక్ష్మి పథకానికి పెద్ద ఎత్తున మహిళలు బారులు తీరారు. చందుర్తి మండల కేంద్రంలో మీ సేవ, జిరాక్స్ సెంటర్ వద్ద పెద్ద ఎత్తున మహిళలు బారులు తీరి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పక్కా ఇల్లు దేవుడెరుగు గానీ మహిళల ఇబ్బందులు అంతా ఇంతా కాదు... ప్రభుత్వం గృహలక్ష్మి పథకానికి సంబంధించి నమూనా ఫారం మూడు రకాలుగా కేటాయించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మొదట దరఖాస్తులు సమర్పించిన అనంతరం ఈ నూమానా చెల్లదు మరో నమూనాలో దరఖాస్తు ఇవ్వాలని అధికారులు కోరడంతో మహిళలు నానా తంటాలు పడ్డారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీ నుంచి పదవ తేదీ వరకు దరఖాస్తులకు గడువు విధించడంతో గృహలక్ష్మి పథకానికి షరతులు విధిస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టడం తప్ప మరేమీ లేదని అన్నారు. దరఖాస్తుతోపాటు కుల ధ్రువీకరణ సర్టిఫికెట్, రేషన్ కార్డు, ఇవన్నీ అవసరమా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఎలాంటి షరతులు లేకుండా స్థలం చూపెడితే ప్రభుత్వ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రెండు నెలల క్రితం బిసి బంధుకు పథకానికి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకుంటే ఇప్పటి వరకు దిక్కే లేదని అన్నారు. పది సంవత్సరాల నుంచి ఇల్లు లేని నిరుపేదలకు ఎవరికీ ఇల్లు ఇవ్వలేదని, ఇప్పుడు గృహలక్ష్మి పథకం తీసుకొచ్చి ఎన్నికల ముందు ప్రజలను మభ్య పెడుతుందని అన్నారు. ఈ ప్రభుత్వం పేద ప్రజలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. ఏది ఏమైనా గృహలక్ష్మి పథకం పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని చెప్పక తప్పదు.

# దళిత నాయకుడు గద్దర్ సంతాప సభ

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా యుద్ధ నౌక దళిత నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు గద్దర్ సంతాప సభను స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని అమరవీరుల స్థూపం వద్ద సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. చివరి శ్వాస వరకు ప్రజల హక్కుల మీద పోరాటం చేసి గద్దర అంత్యక్రియలను ప్రభుత్వం అధికార లాంఛనాలతో నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అల్లపు తిరుపతి, భాజా వెంకటేష్, కన్నం భాను చందర్, గొర్రె అఖిల్ వర్మ, చెరుకు ఫైడి, చిట్యాల మోహన్ రెడ్డి, జక్కం కవిత, పొన్నం రజిత, మంథని మల్లేష్, ఉప్పులేటి హనుమంతు, నూనె కనకలక్ష్మి, పెండ్లి కుమారి, అరకోటి పద్మ, ఎ.రజిత తదితరులున్నారు.

# మృతుని కుటుంబానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుని పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని శివాజీ నగర్‌కు చెందిన తోట మచ్చ అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా మృతదేహాన్ని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ సంద ర్శించారు. ఈ సంద ర్భంగా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట కార్పొరేటర్లు, నాయకులు ఎండి.ముస్తాఫా, బొమ్మక రాజేష్, తాళ్లపల్లి యుగేంధర్, తిప్పారపు శ్రీనివాస్, దూళికట్ట సతీష్ తదితరులున్నారు.

# గృహ లక్ష్మి పథకం దరఖాస్తుకు గడువుపెంచాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

గృహ లక్ష్మి పథకం దరఖాస్తు గడువు పెంచాలని అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్‌కు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వెల్లంపల్లి శ్రీనివాస రావు సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఇంటి స్థలం ఉన్న ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టుకునేందుకు 5లక్షల రూపాయలు ఇస్తామని, ఇప్పుడు దాన్ని 3లక్షల రూపాయలు తగ్గించి, ఇస్తామని ప్రకటించి కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని హడావుడిగా గృహలక్ష్మి పథకం పేరుతో దరఖాస్తులను ఆహ్వానిస్తూ కేవలం మూడు రోజుల గడువు మాత్రమే కేటాయించడం సరికాదని అన్నారు. మరో పది రోజుల గడువు పెంచాలని ఈ వినతి ద్వారా కోరారు.




# మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని మానసిక వికలాంగుల పున రావాస కేంద్రంలో వికలాం గులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం మండల కేంద్రా నికి చెందిన కీర్తిశేషులు పెగడ చందు జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు పెగడ శారద అయిలయ్య, సోదరుడు శివ వికలాంగుల కేంద్రంలో చందు జన్మదిన వేడుకలను నిర్వహించి, వికలాంగులకు అన్నదానం చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ చందు నిత్యం యువతకు సేవ అందించాలని సంకల్పంతో వ్యవహరించే వాడని, అకాల మృతి చెందడం తన సంకల్పాన్ని నెరవేర్చేందుకు ప్రతి ఏడు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పెగడ పరుశ రాములు, పెగడ చందు, ఎపిఎం శ్రీనివాస్, ధర్మేందర్‌తోపాటు మానసిక వికలాంగులు, ఆయాలు పాల్గొన్నారు.

# పోస్టాఫీసుల్లో జాతీయ జెండాల అమ్మకం

గోదావరిఖని, ప్రభాతవార్త.



పెద్దపల్లి పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్ ఆదేశాల మేరకు ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా తపాల శాఖ ఆధ్వర్యంలో ప్రతి పోస్టాఫీసులో జాతీయ జెండాలను అమ్మనున్నట్లు గోదావరిఖని పోస్టల్ సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ అరికాల నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ జెండా కావాల్సిన వారు పోస్టాఫీసుకు వెళ్లి లేదా పోస్ట్‌మాస్టర్ లేదా పోస్ట్ మెన్‌కు 25 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. వెబ్ సైట్ ద్వారా ఈ నెల 12 వరకు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవచ్చని అన్నారు. ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వారికి పోస్ట్‌మెన్ ద్వారా జెండాను ఇంటికి డెలివరీ చేస్తామని ఆయన తెలిపారు. ఏదైనా సంస్థ లేదా విద్యాలయం లేదా కార్యాలయాలు కూడా ఎక్కువ మొత్తంలో జెండాలు అవసరం ఉన్న కూడా పోస్టాఫీస్‌లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# గృహ లక్ష్మి దరఖాస్తు గడువు పొడగించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

గృహ లక్ష్మి పథకం కింద ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం ఉంటే మూడు లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తామని చెప్పి కేవలం మూడు రోజుల సమయం మాత్రమే ఇచ్చి దరఖాస్తులు పెట్టుకోమని ప్రకటించడం సరైంది కాదని, మూడు రోజులలో కులం, నివాసం, ఆదాయం సర్టిఫికెట్లు, భూమి పేపర్లు, ఫొటోసు, ఓటర్ కార్డు, బ్యాంక్ బుక్ ఇవన్నీ తయారు చేసుకునే వరకు మూడు రోజులు గడిచిపోతుందని సిపిఐఎంఎల్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ పేర్కొన్నారు. దరఖాస్తు సమయం పొడగించాలని, ఇండ్లు లేని నిరుపేదలందరికీ కూడా దరఖాస్తు చేసుకున్న వారికి మూడు లక్షల రూపాయలు వెంటనే బ్యాంక్ ఖాతాల్లో పడేటట్లుగా చూడాలని, అది వార్డు స్థాయిలో, గ్రామ స్థాయిలో దరఖాస్తు తీసుకోవాలని కోరారు. పరిశీలన, ఎంక్వైరీ పేరుతో కాలయాపన చేయకుండా అర్హులైన నిరుపేదలందరికీ మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు.

# గద్దర్ పార్థివ దేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ పార్థివ దేహాన్ని ఆదివారం రాత్రి హైదరాబాద్ ఎల్‌బిస్టేడియంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సందర్శించి, పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గద్దర్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సంతాపం ప్రకటించారు.

# బావితరాలకు చేనేత గొప్పతనాన్ని తెలియపర్చాలి

గంగాధర ప్రభాతవార్త:



బావితరాలకు చేనేత వస్త్ర పరిశ్రమ గొప్పతనాన్ని తెలియపరిచేలా చొరవ చూపాలని పరిశ్రమ కార్మికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. గంగాధర మండలంలోని మధురనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సిరిసిల్ల ప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుడు పోరండ్ల పర్శరాములు చేత కేక్ కట్ చేయించారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. చేనేత కార్మికులు ఇప్పటికి తమ వృత్తిని కొనసాగిస్తూ బావితరాలకు చేనేత గొప్పతనాన్ని తెలియజేస్తున్న చేనేత కార్మికులకు ధన్యావాదాలు తెలియజేసుకుంటూ వారికి అన్ని విధాలుగా ప్రభుత్వ ప్రోత్సహకాలు అందేవిధంగా కృషిచే యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు బత్తిని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దూస లక్ష్మీనారాయణ, ఆర్థిక కార్యదర్శి చెన్నూరి శంకర్, ఉపాధ్యాక్షులు ఇప్పలపల్లి శంకరయ్య, కార్యవర్గ సభ్యులు ఇప్పలపల్లి నర్సయ్య, పాలు సమ్మయ్య, ఇప్పలపల్లి చిన్న మధు, ఉడుత మధు, వేముల రవి, ఒడ్డెపల్లి అశోక్, భూపతి, శ్రీనివాస్, శంకర్, మల్లేశం, రాజేషం తదితరులు పాల్గొన్నారు.

# పెచ్చులూడుతున్నసెస్ సభ్యుల సేవా సదన్‌భవన స్లాబ్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

విద్యుత్ వినియోగదారులకు సేవలందించే సెస్ సభ్యుల సేవా సదన్ శిధిలావస్థకు చేరుకుంది. ఏళ్ల తరబడిగా మరమ్మత్తులు చేయకపోవడం, గత పాలకవర్గ సభ్యుల నిర్లక్ష్యం మూలంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని సెస్ సేవా సదన్ భవనానికి వినియోగదారులు వెళ్లడానికి జంకుతున్నారు. ఇటీవల ఎడతెరపి లేకుండా కురిసిన భారి వర్షాలకు భవనమంతా ఉరువడంతో పాటు ఎక్కడికక్కడ స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్నాయి. వినియోగదారులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించాలనే లక్ష్యంతో 1985లో సెస్ సభ్యుల సేవా సదన్ భవనం నిర్మించారు. భవనం నిర్మించి దాదాపు 39 సంవత్సరాలు కావస్తుండడం, అందుకు తోడు ఎన్నికైన ప్రతినిధుల నిర్లక్ష్యం భవనం శిధిలావస్థకు చేరుకుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. భవనానికి బిగించిన కిటికీలు ఎక్కడికక్కడ ఊడిపోతున్నాయి. నెల నెల విద్యుత్ బిల్లులు చెల్లించడానికి మరియు ఇతర పనులకు సేవా సదన్‌కు వెళ్లే వినియోగదారులు భవనం అవతారం చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. ఇటీవల కురిసిన భారి వర్షాలకు భవనం ఒక వైపు ఉరుస్తుండగానే వినియోగదారులు విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్లాబ్ పెచ్చులు ఊడిపోతుండడం ఎక్కడ కూలుతుందోనని వినియోగదారులు భయందోళన చెందుతున్నారు. కార్యాలయంలోని వరండాతో పాటు, సెస్ డైరెక్టర్, సిబ్బంది కూర్చుండే రెండు గదులు సైతం ఉరుస్తున్నాయి. వినియోగదారులకు తెలియకుండానే విద్యుత్ సర్‌చార్జీల పేరిట భారాన్ని మోపే అధికారులు భవన బాగోగులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. శిధిలావస్థకు చేరిన భవనం ద్వారా ప్రమాధము సంభవించక ముందే భవనానికి ముందస్తు మరమ్మత్తులైన చేపట్టాలని ప్రాంత వినియోగదారులు కోరుతున్నారు.

**నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు**
**-సెస్ డైరెక్టర్ గొరిసేని నారాయణరావు**



శిధిలావస్థకు చేరిన సెస్ సేవా సదన్ భవన్ విషయమై సెస్ డైరెక్టర్ గొరిసేని నారాయణరావును వివరణ కోరగా నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న సేవా సదన్ భవన స్థలంలో కమర్షియల్ కాంప్లెక్స్‌తో పాటు నూతన సెస్ భవనాన్ని నిర్మించే ఆలోచనలో ఉన్నట్లు వెల్లడించారు. వినియోగదారులకు సదుపాయాలతో పాటు, విద్యుత్ పరమైన మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమన్నారు. శిధిలమైన భవనానికి త్వరలో తాత్కలిక మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

# ప్రజా గాయకుడు గద్దర్‌కు ఘన నివాళి

గంగాధర ప్రభాతవార్త:



ప్రజా మరణించిన ప్రజా గాయకుడు గద్దర్ అన్నకు మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు తాళ్లపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గంగాధర ఎక్స్ రోడ్‌లోని అంబే ద్కర్ విగ్రహం వద్ద మరణించిన ప్రజా గాయకుడు గద్దర్ అన్నకు ఘనంగా నివాళులు అర్పించారు. గద్దర్ అన్న తెలంగాణకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు తాళ్ల నరేష్, లింగాల లింగయ్య, బిఎస్పీ సీనియర్ నాయకులు శనిగరం నరేష్, మండల అధ్యక్షులు పొత్తూరి సురేష్, మాల మహానాడు మండల అధ్యక్షులు తాళ్ల సురేష్, గ్రామశాఖ అధ్యక్షులు తాళ్ల అంజయ్య, ఉపాధ్యాక్షులు తాళ్ల లక్ష్మణ్, బిజెపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తాళ్ల శేఖర్, సభ్యులు జవ్వాజి మహేష్, బామండ్ల రాఘు, బాబు, గంగయ్య, కోడి శేఖర్, ప్రభాకర్, శ్రీనివాస్, దాసరి అశోక్, ప్రమోద్, కిషన్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ విద్యార్థుల చేనేత మరమగ్గాల సందర్శన

రామడుగు ప్రభాతవార్త:



జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని గోపాల్‌రావుపేట ఆల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు మ్యాక వెంకయ్య పల్లిలో చేనేత మరమగ్గాల పరిశ్రమలను సోమ వారం ఉపాధ్యాయులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా చేనేత పరిశ్రమ నిర్వాహకులను చేనేత పరిశ్రమ ప్రాముఖ్యత, వాటి పనితీరు తదితర అంశాలనుఅడిగి తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి చేనేత బీమా మంజూరు చేయాలి

రామడుగు ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్క చేనేత కుటుంబానికి చేనేత బీమా పథకం వర్తింపజేయాలని జిల్లా పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యాక్షులు కొలిపాక కమలాకర్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు అడిగోప్పుల స్వామిని జిల్లా పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యాక్షులు కొలిపాక కమలాకర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత బీమా ఇవ్వడాన్ని ప్రశంసిస్తు, దళితబందులాగానే చేనేతబందు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు, టిఆర్ఎస్ యూత్ రామడుగు మండల ఉపాధ్యాక్షులు బుదారపు కార్తిక్, పద్మశాలి సంఘం అధ్యక్షులు అడిగొప్పుల నర్సయ్య, ఉపాధ్యాక్షులు అడిగొప్పుల శంకరయ్య, నాయకులు కొలిపాక ప్రవీణ్, అడిగొప్పుల తిరుపతి, అలిశెట్టి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఆధాయ ధృవీకరణ లేకున్నా దరఖాస్తు చేసుకోవాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఆధాయ ధృవీకరణ పత్రం ఒక వేళ ఆలస్యమైన అర్హులైన లబ్దిదారులు గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చునని గంభీరావుపేట తహసీల్దార్ లగిశెట్టి భూపతి తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. 10వ తేదిలోపు అర్హులైన ప్రతి ఒక్కరు గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తుచేసుకోవాలన్నారు. గడువులోపు ఆధాయ ధృవీకరణ సర్టిఫికేట్ అందిన వారు సర్టిఫికేట్ జతచేసి దరఖాస్తు చేయాలని, అందని వారు ఆందోళన పడవద్దని కోరారు.

# చొప్పదండి వార్త



## ఘనంగా చేనేత దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో పట్టణ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు దండె రాజయ్య ఆధ్వర్యంలో చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి కులబాంధవులు అనుబంధ సంఘాల కుల నేతలు నేతన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. అనంతరం చేనేత సహకార సంఘం కార్మికులను ఘనంగా సన్మానించారు. పద్మశాలి కులబాంధువులందరూ రాజకీయంగా దృడ సంకల్పంతో ముందుకు సాగాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిసి కార్పోరేషన్ ద్వారా అందజేస్తున్న లక్ష రూపాయలను పద్మశాలీలకు వర్తింపజేయాలని పద్మశాలి సంఘం అధ్యక్షులు దండె రాజయ్య మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్యలు ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మాజి ఎంపిపి, జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వల్లాల క్రిష్ణహరి, నాయకులు మహేశుని మల్లేశం, దండె జమున క్రిష్ణ, దండె లింగన్న, దూస రాము, దూస లక్ష్మీనర్సయ్య, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ రమేష్, గ్యాజంగి రాములు, గాలిపెల్లి రమణయ్య, మంచికట్ల విఠల్, క్యాతం పురుషోత్తం, వల్లాల నాగేష్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు అనుమండ్ల నర్సయ్య, మాజీ ఎంపిటిసి ఎలిగేటి తిరుపతి, బోగ హరికిషన్, తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం పశువుల సంరక్షణ కోసం ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తుందని పశు సంపద కలిగిన రైతులు ఈ ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని కొలిమికుంటలో పశువులకు, ఆవులకు, గేదేలకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తోట కోటేష్, ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, మండల పశువైద్యాధికారి శశికాంత్ రెడ్డి, వైద్య సిబ్బంది రైతులు మాచర్ల రమేష్, ఆవుల తిరుపతి, అశోక్, కనకయ్య, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆవసరాల పిల్లలపై శ్రద్ధ చూపాలి

చొప్పదండి ప్రభాతవార్త:

ప్రత్యేక అవసరాల పిల్లలపై బోధకులు ప్రత్యేకమైన బోధ చూపి వారి పురోభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ సూచించారు. ఈ మేరకు హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో భవిత కార్యాలయాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. భవితలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు బోధకులుగా పెద్ది శ్రీనివాస్, కట్టెకోల పద్మలు నియామకం కాగా ఆయన వారికి పలు సూచనలు చేశారు. భవిత సెంటర్‌కు వచ్చె పిల్లలు మానసిక రుగ్మాలతోని ఉంటారని, వారి స్థితిగతులను పరిగణనలోనికి తీసుకుని వారిలో మానసిక పరివర్తన వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. సమయపాలన తప్పకుండా పాటించాలని సూచించారు.

## ఎస్సైగా ఎంపికైన సమతను అభినందించిన కౌన్సిలర్

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన ఎముండ్ల బీరయ్య కూతురు ఎముండ్ల సమత రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్సై ఫలితాలలో విజయం సాధించడంతో 3వ వార్డుకౌన్సిలర్ మహేశుని సంధ్య మల్లేశంలు ఆమెను ఘనంగా సన్మానించి అభినందించారు. తమ వార్డు పరిధిలో ఎస్సైకి ఎంపిక కావడం అభినందనియమని అన్నారు. ప్రతి విద్యార్థి నేటి పోటీ ప్రపంచంలో నిర్దిష్ట ప్రణాళికను ఏర్పాటు చేసుకుని పోటీ పరీక్షలకు సిద్దమైతే విజయం బానిసౌతుందని అన్నారు. ఈ సమతను పలువురు ఆదర్శంగా తీసుకుని ఉద్యోగ రంగంలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏముండ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి

## - జిల్లా పరిషత్ ముట్టడి

నల్లగొండటౌన్ ఆగస్ట్ 7 ప్రభాతవార్త

మండల పరిషత్ జిల్లా పరిషత్ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లను వెంటనే రెగ్యులర్ చేయాలని సిఐటియు రా ష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయితీరాజ్ స్కూల్స్ స్వీపర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 43వరోజు సమ్మె కొనసాగింది. సమ్మెలో భాగంగా సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయం ముట్టడించి రెండు గంటలపాటు ఉద్యోగులందరు బయట నిలబడి ఉన్నారు. ఈ సందర్భంగా డిప్యూటి సీఈవో కాంతమ్మకు వినతిపత్రం సమర్పించారు. మహిళ స్వీపర్లు డిప్యూ టి సిఈఓ కాళ్లపై పడి వేడుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ 43రోజులుగా ఆందోళన చేస్తున్న అసెంబ్లీలో ప్రతిపక్షాలు స్వీపర్ల వేతనాలు పెంచాలని కోరినా ముఖ్యమంత్రి స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. స్వీపర్లందరు ఎసీ ్స, ఎస్టీ, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారన్నారు. తెలంగాణ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత ్తయ్య, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులుబీమగాని గణేష్, తెలం గాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్‌యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి సలివోజు సైదాచారి ముట్టడిలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్వీపర్ల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింప జేయాలని డిమాండ్ చేశారు. స్వీపర్ల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియ జేస్తున్నామన్నారు. ఈ ముట్టడి కా ర్యక్రమం లో పంచాయితీరాజ్ స్కూల్ స్వీపర్స్‌యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు పనస నర్సి ంహ గౌడ్, ఉపాధ్యక్షులు పి.ఎల్లయ్య, ఎండి.సత్తార్, మహిళ అధ్యక్షు రాలు ఈ.పూలమ్మ, ప్రధాన కార్యదర్శి ఎండి.అనీఫ్, యాదగిరి, కోశాధికారి వెంకటనారాయణ, సహాయ కార్యదర్శులు లింగయ్య, మేడిగ నాగయ్య, ఇసా ్మయిల్, స్వామి, వి.కోటయ్య, దేవి, కృష్ణవేణి, చెన్న కృష్ణయ ్య, సోమలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా గాయకుడు గద్దర్ మృతి సమాజానికి తీరని లోటు

చిట్యాల రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమ గళం, ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ మరణం సమాజానికి తీరని లోటు అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి పేర్కొన్నారు. ఆదివారం ప్రజా యుద్ధ నౌక గద్దర్ మృతి చెందడంతో చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి ఆయన పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచన విధానంతో ప్రజలను చైతన్యవంతం చేసి ఉద్యమాల వైపు మళ్లించి మహా నాయకుడు గద్దర్ అని, మార్క్స్, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోయిన విప్లవ వీరుడు ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిన బూనారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాలు, తెలంగాణ ఉద్యమంలో గద్దర్ గుండ్రాంపల్లికి వచ్చి అమరుల స్మారక స్థూపానికి నివాళులర్పించి తన మాట, పాట, ఆటలతో ప్రజలను ఉర్రూతలూగించి నిజాం ఆగడాలను ఎత్తిచూపి ఎర్ర జెండా గొప్పతనాన్ని ప్రజలకు అందగా ఉన్న విషయాలను వివరించారు. గద్దర్‌తో గుండ్రాంపల్లి గ్రామ ప్రజలకు విడదీయలేని సంబంధం ఉందని గుర్తు చేశారు. సమాజ మార్పు కోసం దేశంలో జరుగుతున్న అసమానతలకు వ్యతిరేకంగా కుల నిర్మూలన కోసం మహిళల, అణచివేతకు వ్యతిరేకంగడా మహిళల హక్కుల కోసం, కుల నిర్మూలన కోసం పోరాడారన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేసిన గద్దర్ మరణం సమాజానికి తీరని లోటని ఆయన ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్రాంపల్లి గ్రామ సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సి ంహ, సిపిఎం గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి బుస్సు వరప్రసాద్, వార్డు సభ్యుడు గోపగోని నర్సి ంహ, నాయకులు దుబ్బ కుమారస్వామి, పానుగుళ్ల వెంకటేశం, మారగోని అంజయ్య, బొడిగె బక్కశెట్టి, ఎండి గాలీబ్, మదార్, రాములు, గోపగోని అచ్చులు, బొడిగె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

చిట్యాల, ఆగస్టు 7 ప్రభాతవార్త



చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని రోటరీ క్లబ్ ఆఫ్ చిట్యాల(3150) నూతనంగా ఏర్పడిన కమిటీ ప్రమాణ సీ ్వకార మహోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్టు గవర్నర్ బుసిరెడ్డి శంకర్‌రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ చెన ్న లక్ష్మణ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై నూతనంగా ఎన్నికైన రోటరీ క్లబ్ ఆఫ్ చిట్యాల అధ్యక్షుడిగా గుండెబోయిన సైదులు, ప్రధాన కార్యదర్శిగా మారగోని రమేష్, కోశాధికారిగా ఎడ్ల శ్రీశైలం, ఉపాధ్య క్షులుగా కొత్తూరు రాము, గాలి యాదగిరి, అడ్మినిస్ట్రేటివ్ గడ్డం సత్తిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఖమ్మంపాటి నరసింహ, ట్రైనర్ చిరబోయిన యాదయ్య, డైరెక్టర్ యూత్ సర్వీస్ కమ్మలపల్లి సత్యనారాయణ, డైరెక్టర్ కమ్యూనిటీ సభ్యులు మేకల భిక్షం, డైరెక్టర్ క్లబ్ సర్వీస్ నరేందర్‌కుమార్, డైరెక్టర్ రోటరీ ఫౌండేషన్ షేక్ ఖాసి, జంగిలి సైదులు, కొత్తపల్లి నవీన్, కదారి సత్యనారాయణ, వరకాంతం భాస్కర్‌రెడ్డి, వంగాల సాయి, ఏనుగు రవీందర్‌రెడ్డి, పెందుర్తి శ్రీనివాస్‌లతో ప్రమాణ సీ ్వకారం చేయించి మాట్లాడారు. అనంతరం రోటరీ క్లబ్ చైర్మన్ బుచ్చిరెడ్డి చిట్యాలకు చెందిన యువకులకు క్రికెట్ క్రీకడా కిట్‌ను బహూకరించారు.

# సత్తమ్మ మృతికి కాంగ్రెస్ నాయకుల నివాళి

చిట్యాల రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త




చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు శివశెట్టి గౌరయ్య మాతృమూర్తి శివశెట్టి సత్తమ్మ ఇటీవల మృతి చెందింది. సోమవారం గ్రామంలో మృతురాలి కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదనకర్మ కార్యక్రమానికి టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్, పార్టీ నాయకులతో కలిసి హాజరై సత్తమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట కా ంగ్రెస్ పార్టీ చిట్యాల మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సి ంహ, గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్, మండల నాయకులు కందాటి రమేష్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి బండ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు బత్తుల సత్తయ్య, అన్నెబోయిన రమేష్, బండ అంజయ్య, దోర్నాల రామచంద్రయ్య, దుబ్బ కుమారస్వామి, అంబాల ప్రవీణ్‌కుమార్, వరకాంతం అంజిరెడ్డి, పంతంగి రామారావు, బుస్సు మధుసూదన్, కామాటి లింగయ్య, రెడపాక యాదయ్య, నమ్ముల కిరణ్‌కుమార్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలో 55 కోట్లతో 1200 కుటుంబాలకు ఇండ్లు

- సొంత ఇంటి కల నిజం చేయబోతున్న సిఎం కెసిఆర్‌గారి గృహలక్ష్మి పథకం
- 400 కుటుంబాలకు ఎవరి జాగాలో వారికి రూ. 3 లక్షల కేటాయింపు
- 75 గజాలు, రూ. 5.30 లక్షల చొప్పున 496 కుటుంబాలకు నంది కమాన్, అగ్రహారం మిషన్ భగీరథ వద్ద లే ఔట్, ప్లాట్లు సిద్ధం
- బుడగ జంగాలు, పూసల, సవరాల, దాసరి కులాల, పార్వతిపురం వారికి 160 కుటుంబాలకు రూ. 5.30 లక్షల కేటాయింపు
- బస్టాండ్ వద్ద నిర్మాణంలో ఉన్న 144 ఇండ్లు 144 కుటుంబాలకు కేటాయింపు
- నియోజకవర్గంలో ఈ పథకం కింద 4800 కుటుంబాలకు లబ్ధి
- నేటి నుండి మహిళల పేరుమీద దరఖాస్తులస్వీకరణ
- ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ మాధవి రాజు, కమీషనర్ అన్వేష్, కౌన్సిలర్లు పుర ప్రముఖులతో కలిసి గృహలక్ష్మి పథకంపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలకు గత కొంత కాలం నుండి ప్రతి వారం అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేశామనిఅన్నారు. ఇట్టి నిర్మాణాలకు నేటి నాంది ఏర్పడిందన్నారు. నియోజక వర్గంలో సుమారు 4800 ఇండ్ల నిర్మాణాలకు అన్ని గ్రామాల నుండి దరఖాస్తు స్వీకరణ జరుగుతుందని అన్నారు. ఇల్లు లేని ప్రతి పేదవాడి సొంత ఇంటికల తీర్చడమే సిఎం కెసిఆర్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా సొంత ఇంటి కల నిజం చేయబోతున్న సిఎం కు మనందరి తరుపున ధన్యవాదాలని అన్నారు.



# మండల్ కమీషన్ సిఫారసులను అమలు చేయాలి

మంథని - ప్రభాతవార్త

మండల్ కమీషన్ సిఫారసులను పూర్తిస్థాయిల అమలు చేయాలనే డిమాండ్‌తో మండల్ డేను నిర్వహించుకోవటం జరుగుతుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. సోమవారం మండల్ డేను పురస్కరించుకుని స్థానిక బొక్కలవాగు పైన ఉన్న బిపి మండల్ విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో కల్పించిన ఆర్టికల్ 340 ప్రకారం సామాజిక విద్యాపరంగా వెనుకబడిన తరగతుల పరిస్థితులను పరిశీలించేందుకు రాష్ట్రపతి ఒక కమీషన్ నియమించి ఆకమీషన్ సూచించిన తగు సిఫపారసులకు చర్యలు తీసుకునేందుకు పార్లమెంటుకు సూచించటం జరుగుతుందన్నారు. 1979లో జనతా ప్రభుత్వ కాలంలో ఏర్పాటు చేసిన రెండవ వెనుకబడిన తరగతుల కమీషన్ చైర్మన్ గా బిపి మండల్ భాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. ఆయన 1980 డిసెబర్ 31న నివేదికను సమర్పించినట్లు ఆయన తెలిపారు. తరువాత విచ్చిన ప్రభుత్వాలు మండల్ కమిషన్ సిఫారసులను పట్టించుకోలేదన్నారు. కే ంద్ర ప్రభుత్వం మండల్ కమీషన్ సిఫారసులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతి సంవత్సరం ఆగస్టు 7న మండల్ డేను జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల పార్టీ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, మహిళా అధ్యక్షురాలు బుద్దార్థి రాణి తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# ప్రజాయుద్ధ నౌక గద్దర్‌కు కాంగ్రెస్ పార్టీ ఘన నివాళులు

మంథని - ప్రభాతవార్త

ప్రజాయుద్ధనౌక తెలంగాణ ఉద్యమకారుడు ప్రజాకవి గద్దర్ మృతి తెలంగాణ కు తీరని లోటని కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కొవ్వత్తుల్తో గద్దర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు ఆదేశాల మేరకు గద్దర్‌కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించటం జరిగిందన్నారు. గద్దర్ తన ఆటపాటలతో సామాజాన్ని చైతన్యపరిచాడన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమసురేశ్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి ఆయేషా ఆరిఫ్, కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్‌కాచే,పోలు శివ, గోటికార్ కిషన్, తోకల మల్లేశ్, మాచిడి రవితేజగౌడ్, మంతని సత్యం, సురేశ్, లైశెట్టి రాజు, అబ్దుల్ అలీం, జమీల్‌అహ్మద్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.



## యంత్రాల విడిభాగాల కొనుగోలుపై సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 ఏరియాకు సంబంధించి భూగర్భ గనులలో అవసరమైన యంత్రాలకు సంబంధించిన విడిభాగాల కొనుగోలు గురించి జిఎం చింతల శ్రీనివాస్ ఏరియా ఇంజనీర్లతో సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఎప్పటికప్పుడు అవసరమైన విడిభాగాలను తెప్పించు కోవాలని, భూగర్భగనులలో పలు రకాల యంత్రాలకు అవసరమైన విడిభాగాలను అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. ఉత్పత్తికి అంతరాయం కలగకుండా తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, ఇన్‌ఛార్జి ఏరియా ఇంజనీర్ మదన్ మోహన్, ఇన్‌ఛార్జి స్టోర్స్ వార ప్రసాద్, ఎజిఎం ఐఇడి ఆంజనేయులు, పర్చేస్ అధికారి శ్రీనివాస్, గ్రూప్ ఇంజనీర్ రాందాస్, ఓదెలు, ఇతర అధికారులున్నారు.



# సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ కేంద్ర కార్యవర్గ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనిలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ కేంద్ర కార్యవర్గ సమావేశం సోమవారం జరిగింది. యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కాంట్రాక్టు కార్మిక సంఘ్ అధ్యక్షులు సిహెచ్.రమేష్, ఎబికెఎంఎస్ సభ్యులు మంద రమాకాంత్, పులి రాజారెడ్డి, కార్యదర్శి మాధవ నాయక్, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, పేరం రమేష్, 11 ఏరియాల నుంచి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదీర్ఘమైన చర్చల అనంతరం సింగరేణిలోని కార్మికుల సమస్యలపై తీర్మాణం చేశారు. సింగరేణిలో 1469 ఎకరాల భూములు ఖాళీగా ఉన్నాయని, కొన్ని ఖాళీ అయిన క్వార్టర్స్ ఉన్నాయని, వాటిని పదవీ విరమణ పొందిన కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చి, రూ.50లక్షల రుణం వడ్డీ లేకుండా చెల్లించాలని, శేఖ్‌పేటలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి వెయ్యి గజాలలో కార్మికులకు వైద్య సదుపాయం, వెళ్లే వారికి విశ్రాంతి గదులు నిర్మించాలని, సింగరేణి నిధులతో నిర్మించబడిన మెడికల్ కాలేజీలో 50శాతం కార్మికులకు పిల్లలకు కేటాయించాలని, కేంద్రం నిధులతో కట్టే ఇఎస్ఐలోని మెడికల్ కాలేజీలో ఇచ్చిన విధంగా చూడాలని, ప్రతి గనిలో ఆర్ఓ ప్లాంట్ నిర్మించి శుద్ధమైన నీటిని అందించాలని, తదితర తీర్మాణాలు చేశారు.సమావేశంలో సారంగపాణి, ప్రసాద్, హరీష్, స్వామి తదితరులున్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీ

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం లయన్స్ క్లబ్, లయన్స్ క్లబ్ మగువ గోదావరిఖని ఆధ్వర్యంలో తానిపర్తి విజయలక్ష్మి, బంక కళావతి, మనిషా అగర్వాల్, డాక్టర్ కెటి లక్ష్మీవాణి, గాలి సునీత అధ్యక్షతన సోమవారం తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా కల్యాణ్ నగర్‌లో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగాతల్లి పాల విశిష్టతను తెలిపే కరపత్రాలను పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు. అనంతరం 48వ డివిజన్ అడ్డగుంటపల్లి, గణేష్ నగర్, మారుతి నగర్ అంగన్‌వాడీ సెంటర్లలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సోమారపు లావణ్య, డాక్టర్ వనజా రాపోలు, సూర్య దేవర జ్యోతి, సంక్షేమ రెడ్డి, అంగన్‌వాడీ సెంటర్ నిర్వాహకులు జి.కోమల, అనిత, జి.శ్రీలత తదితరులున్నారు.



మంథని వార్త

## రచ్చపల్లి గ్రామంలో ఘనంగా తల్లిపాల వారోత్సవేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని రచ్చపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఘనంగా తల్లిపాల వారోత్సవ వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ కనవేన శ్రీనివాస్ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి అన్నప్రాసన చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బాలింతలకు, గర్భిణీలకు పాలు, గుడ్లు ఒక్కపూట సంపూర్ణభోజనం సరఫరా చేస్తుందన్నారు 6నెలల పిల్లలకు నెలకు 16గుడ్లు, బాలామృతం అందించటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలోఅంగన్‌వాడీ టీచర్ సరిత, సునిత, సింగమనేని ఆశోక్,శనిగరం ప్రవీణ్, సుశీల, సుష్మా, జాన్సి తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్‌కు కొవ్వత్తులతో నివాళి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ప్రజా కవి, ప్రజా యుద్ధ నౌక గద్దర్ మరణంతో తెలంగాణ సాంస్కృతిక సారథి, పెద్దపల్లి జిల్లా కళాకారుల పక్షాన గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో అమరవీరు స్థూపం వద్ద కొవ్వత్తులతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రజలను చైతన్య పరిచే గద్దర్ ఒక శక్తిగా పాటల తూటాగా ప్రజల గుండెల్లో తన పాటతో దూసుకెళ్లి ఎంతో మంది యువకులకు స్ఫూర్తి నింపి ఉద్యమాల వైపు తన పాట నడిపించిందని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనగామ రాజనర్సు, వడకపురం రవి కుమార్, జిన్న రమ, సానకొండ రవీందర్, మంథని స్పందన, జక్కుల స్వప్న, జన్నె శ్వేత, ఎస్‌కె సమీరా, లింగంపల్లి రాజేష్, దారంగుల రాజేశ్వరీ తదితరులున్నారు.

## సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు కళాకారుల వినతి

ముత్తారం, ప్రభాతవార్త.



సమస్యలను పరిష్కరించాలని పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను ముత్తారం మండలానికి చెందిన కళాకారులు సోమవారం కలిసి వినతి పత్రం పత్రాన్ని సమర్పించారు. తెలంగాణ ఉద్యమంలో తమ ఆట పాటతో పోరాటాన్ని ఉధృతం చేసిన తమకు ఉద్యోగాలు లభిస్తాయని అనుకున్న తరుణంలో మొదటి దఫాలో రాక ప్రస్తుతం కుటుంబాలను వెళ్ల దీయలేక నానా ఇబ్బందులను పడుతున్నామని, కనీసం రెండవ దఫాలోనైనా ఉద్యోగాలు వచ్చేలా చూడాలని ఈ వినతి ద్వారా కలెక్టర్‌ను కళాకారులు కోరారు.

## మోకు జారీ గీత కార్మికునికి గాయాలు

ముత్తారం, ప్రభాతవార్త.

కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో మోకు జారీ ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన తిప్పని సతీష్ కుమార్ గౌడ్‌కు సోమవారం తీవ్ర గాయాలు అయ్యాయి. దీన్ని గమనించిన తోటి గీత కార్మికులు హుటాహుటిన అతన్ని మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాణాపాయం లేదని, గాయాలు మాత్రమే అయ్యాయని వైద్యులు తెలిపారు. గాయపడ్డ సతీస్ కుమార్ గౌడ్‌ను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరుతున్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఓ వరం

**- రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి**

ముత్తారం, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేద అనారోగ్య బాధితకు ఓ వరం లాంటిదని మాజీ ఎంపిపి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి అన్నారు. ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన ఎంబడి మొగిలి, బర్ల కొమురయ్య, కురాకుల లక్ష్మి ఇటీవల అనారోగ్యానికి గురి కాగా, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా చెక్కులు మంజూరు అయ్యాయి. ఎంబడి మొగిలికి 30వేలు, బర్ల కొమురయ్యకు 17500 రూపాయలు, కురాకుల లక్ష్మికి 16వేల రూపాయల చెక్కులు మంజూరు కాగా మాజీ ఎంపిపి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి సోమవారం అందజేశారు.



కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అగ్గి మల్ల సతీష్, గద్దం సదన్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మాదాసి రమేష్, వార్డు సభ్యులు చిలివేరి నరేష్, బిఆర్ఎస్ మండల సహాయ కార్యదర్శి కాసు సదన్, వంజాల రమేష్ తదితరులున్నారు.

# నిర్దేశించిన ప్రభుత్వ పథకాల లక్ష్యాలను పూర్తి చేయాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

నిర్దేశించిన మేరకు ప్రభుత్వ పథకాల లక్ష్యాలను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి తెలంగాణకు హరితహారం,గృహలక్ష్మి,ఇంటి స్థలాల పంపిణీ,జీఓ 59,నోటరీ భూముల క్రమబద్ధీకరణ,బిసి,మైనార్టీలకు లక్ష ఆర్థిక సాయం,గొర్రెల పంపిణీ,దళితబంధు వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు.ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,టిఎస్ దివాకర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ తెలంగాణకు హరితహారం క్రింద ఉన్న లక్ష్యాలను సెప్టెంబర్ 15 నాటికి పూర్తి చేయాలని,దానికి అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌లకు సూచించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక రోజు కోటి మొక్కలు నాటేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని,ప్రతి జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తింపు,గుంతల తవ్వకం చేపట్టాలని అన్నారు.నీటి పారుదల శాఖ పరిధిలోని భూములలో ఏర్పాటు చేస్తున్న సంపద వనాలలో లక్ష్యం మేరకు మొక్కలు నాటే ప్రక్రియ 2 వారాల్లో పూర్తి చేయాలని సీఎస్ సూచించారు.జిల్లాలో హరితహారం క్రింద మొక్కలు నాటడంతో పాటు మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని సిఎస్ తెలిపారు.గొర్రెల పంపిణీ పథకం కింద జిల్లాలకు ఇప్పటి వరకు నిర్దేశించిన లక్ష్యం త్వరితగతిన చేరుకోవాలని సిఎస్ సూచించారు.ఈవారం నుంచి ప్రతి జిల్లాకు గొర్రెల యూనిట్ల పంపిణీ లక్ష్యం రెట్టింపు చేశామని,గొర్రెల యూనిట్ల కొనుగోలు వేగవంతం చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సిఎస్ పేర్కొన్నారు.బిసి కులవృత్తుల లక్ష రూపాయల ఆర్థిక సహాయం కింద మొదటి దశలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 300 మంది లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని,దీనికి సంబంధించిన నిధులు జిల్లాలకు విడుదల చేశామని,ప్రతి అసెంబ్లీ పరిధిలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యేలతో ఆగస్టు 10లోపు చెక్కుల పంపిణీ పూర్తిచేయాలని సీఎస్ సూచించారు.మైనార్టీల సంక్షేమం కింద లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకంలో జనాభా ప్రాతిపదికన జిల్లాలకు లక్ష్యాల మేరకు లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రొసిడెంగ్స్ జారీ చేయాలని,చేసిన వెంటనే నిధులు మంజూరు



అవుతాయని చెక్కుల పంపిణీ చేపట్టవచ్చని అన్నారు.గృహలక్ష్మి పథకం కింద జిల్లాలో తహశీల్దార్ కార్యాలయం,మున్సిపల్ కార్యాలయం,కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి,ఆగస్టు 10 వరకు ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించాలని అన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి గృహలక్ష్మిపథకం కింద 3 వేల ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని,ఇప్పటి వరకు జిల్లాలో ఇండ్ల కోసం వచ్చిన ధరఖాస్తులను ఆగస్టు 10 వరకు వచ్చే ధరఖాస్తుల జాబితా రూపొందించి ఆగస్టు 20 నాటికి క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేయాలని సిఎస్ తెలిపారు.ఆగస్టు 25 నాటికి గృహలక్ష్మి ఇండ్ల మంజూరు పూర్తి చేయాలని అన్నారు.రెండవ దశలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 1100 మంది లబ్ధిదారులకు దళితబంధు పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని సిఎస్ తెలిపారు.జిల్లాలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం స్థానిక ఎమ్మెల్యేలో సమన్వయంతో దళిత బంధు లబ్ధిదారులను ఎంపిక చేయాలని సిఎస్ అన్నారు.ప్రభుత్వ కారుణ్య నియామకాల కోసం 1266 కార్యాలయ సబార్డినేట్ పోస్టులు జూనియర్ అసిస్టెంట్ గా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు సంఖ్య 79 విడుదల చేసిందని,దాని ప్రకారం జిల్లాలో 10 రోజుల్లో నియామక ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.కారుణ్య నియామకాల కింద డిగ్రీ అర్హత ఉన్న వారికి జూనియర్ అసిస్టెంట్,మిగిలిన వారికి కార్యాలయ సబార్డినేట్ పోస్టులు కింద భర్తీ చేయాలని అన్నారు.ప్రజల నుండి వస్తున్న విజ్ఞప్తుల మేరకు వ్యవసాయేతర నోటరీ భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అనుమతించిందని అన్నారు.125 గజాల కంటే తక్కువ ఉన్న నోటరీ భూములను స్టాంప్ డ్యూటీ లేకుండా క్రమబద్ధీకరిస్తామని,125 గజాల కంటే ఎక్కువ ఉన్న నోటరీ భూములను స్టాంప్ డ్యూటీ వసూలు చేసి క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ వీడియో సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ట్రాష ఐఎంఏ ఆధ్వర్యంలో మెడికో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో చదువుతూ ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన 11 మంది మెడికో విద్యార్థులని గుర్తించి వారికి ఉపకార వేతనాలు అందజేసిన రాష్ట్ర ఐఎంఏ నాయకులు.ఒక్కొక్క విద్యార్థికి రూ.20 వేలు స్కాలర్ షిప్‌ను అందజేయగా,ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు బిఎన్‌రావు మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్ల కొరకు డాక్టర్ల హక్కులను కాపాడుతూ సమాజానికి డాక్టర్లు సేవ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల సూపరిడెంట్ డాక్టర్ రాములు,వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ రఘు,రాష్ట్ర జనరల్ సెక్రెటరీ డాక్టర్ విజయరావు,వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జగన్మోహన్‌రావు,ఫైనాన్స్ సెక్రటరీ డాక్టర్ రాజేంద్రకు మార్యాదవ్,జాయింట్ సెక్రెటరీ డాక్టర్ అలీమ్,డాక్టర్ రెడ్డి,డాక్టర్ గురువారెడ్డి,జగిత్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ తాటిపాముల సురేష్‌కుమార్ కార్యదర్శి డాక్టర్ అజయ్‌రెడ్డి,కళాశాల సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీరామ కృష్ణ సాయి మందిరంలో భజన

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సామూహికంగా నిర్వహించారు. శ్రీ యతీవర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలో సోమవారం రాత్రి శ్రీరామకృష్ణ సాయి మందిరంలో అదరాసు శ్రీధర శర్మ పర్యవేక్షణలో, రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో, చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. 7 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతకు ముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. ప్రసాద దాతలు పంది వెంకటయ్య సుగుణమ్మలు అందజేయగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. దాత నాళ్ళ శేఖర్ పిల్లలకు ప్రోత్సాహకంగా ప్రత్యేకంగా బహుమతులు అందజేయగా, కుమావత్ మనోహర్ పెన్నులను పంపిణీ చేశారు. మండలి తరపున దాతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ధర్మపురి వార్త

## గృహలక్ష్మి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

**- నాయబ్ తహశీల్దార్ ఉదయ్ కుమార్**

ముత్తారం, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులను సమర్పించాలని నాయబ్ తహశీల్దార్ ఉదయ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నివాస స్థలం ఉండి, ఇల్లు లేని బలహీన వర్గాలకు చెందిన వారు, ఆహార భద్రత కార్డు కలిగి, జీవో నెంబర్ 59లో లబ్ది పొందని వారు ఈ పథకానికి అర్హులని ఆయన తెలిపారు. ఈ నెల 7 నుంచి 10 వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. దరఖాస్తు దారు ఖాళీ స్థలం హక్కు పత్రాలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, జిరాక్స్ కాపీలతో సమర్పించాలని సూచించారు. సమర్పించిన దరఖాస్తులపై ఈ నెల 20 నుంచి విచారణ జరుగుతుందని, 25 నాడు ఇళ్ల మంజూరీ జాబితా ప్రకటించడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

## చేనేత కార్మికులకు సన్మానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ ఆదేశానుసారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా వార్డు కౌన్సిలర్ అడువల జ్యోతిలక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చేనేత కార్మికులను సన్మానించిన మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు మచ్చ బుచ్చయ్య,కొక్కుల గంగరాజం,కోమాకుల నారాయణ,దాసరి నర్సయ్య,సిరిపు రవు మల్లయ్య,సిరిపురాపు సత్తవ్వ,కొమకుల లక్ష్మి,గుండేటి లక్ష్మి,బోగ స్వప్న,కౌన్సిలర్లు క్యాదసు నవీన్,దాసరి లావణ్యప్రవీణ్,అల్లే గంగ సాగర్ నాయకులు వొల్లెం గంగాధర్,బోగా చిన్న జి.ఆర్ వనమాల నిరంజన్,గౌరి శ్రీనివాస్,చెట్‌పల్లి సుధాకర్,చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## ఖలీంభాయ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ మైనార్టీ పార్టీ ఉపాధ్యక్షులు ఖలీంభాయ్ కాలు ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ హైదరాబాద్‌లో గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.

## రాజాపేటలో జిపి కార్మికుల రాస్తారోకో -గద్దర్‌కు నివాళులు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలో సోమవారం ప్రజా యుద్ధ నౌక గద్దర్‌కు గ్రామపంచాయతీ కార్మికులు అశ్రునివాళులు అర్పించారు. జేఏసీ ఆదేశాల మేరకు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల రామయ్య, ఎడ్ల లక్ష్మణ్, వేముల హేమలత, మదోత్ వసంత, కోయముక్కు ఎల్లయ్య, మెడి మల్లయ్య, తాళ్లపల్లి సత్తయ్య, కొమ్ము కిష్టమ్మ, నగరం నర్సమ్మ, మదోత్ తీత్రి, మదోత్ హట్టి, ఇంజ లక్ష్మీ, ఇంజ ప్రభాకర్, నగరం నర్సయ్య, భూపతి బాలచందర్, కుడుదుల రాజు, వెంకటాపురం మహేందర్, మార్క బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**ప్రజావాణి ఫిర్యాదులు 24**

**అదనపు కలెక్టర్లు బిఎస్ లత,టిఎస్ దివాకర్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు బిఎస్ లత,టిఎస్ దివాకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులు అదనపు కలెక్టర్లు స్వీకరించారు.ఈ సందర్బంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని,అదికారులు సానుకూలంగా వ్యవహరించడతోపాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 24 ఫిర్యాదులు,వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబందిత అదికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా అధికారులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**- సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిఎం ఎ.మనోహర్ అధికారులకు సూచించారు. ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం స్వతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ముఖ్య అధికారులతో ఆయన సమీక్షించారు. ఆగస్టు 15న నిర్వహించే వేడుకలను కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వఇహించనున్నట్లు తెలిపారు. వేడుకలకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా విజయవంతం అయ్యేలా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. సమావేశంలో వికెపి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, డివైపిఎం వేణుగోపాల్, ఈఈ సివిల్ ప్రతాపగిరి రాజు, జెఇ రాధాక్రిష్ణ, జూనియర్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి తదితరులున్నారు.

# తెలంగాణ రాష్ట్రంలోనే చేనేత సంక్షేమానికి పెద్దపీట



**- మహానీయులందు బలహీన వర్గాలకు చెందిన వారే**

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

**మంథని - ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాతనే చేనేత సంక్షేమానికి పెద్దపీట వేయటం జరిగిందని బిఆర్ఎస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు అనేకసంక్షేమ పథకాలను అమలు చేసూ వారిని అన్నివిధాలుగా ఆదుకుంటుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. సోమవారం చేనేత దినోత్సవం సందర్భంగా మంథని పట్టణంలోని గాంధీచౌక్‌లో పుట్ట లింగమ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో కలిసి ముఖ్యఅథితిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు చేనేత పరిశ్రమను ఏనాడు పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ నాయకులు చేనేతల భవిష్యత్తును విస్మరించారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పాలకులు చేనేతను ప్రోత్సహించక పోవటంతోనే చేనేత పరిశ్రమలు అనేకం మూతపడ్డాయని వాటి స్థానంలో పాలిస్టర్ బట్టలు వచ్చాయని ఆయన అన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం చేనేత రంగాన్ని ప్రోత్సహించే విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ రంగంలో అనేక సంస్కరణలు తీసుకరావటం జరిగిందన్నారు. చేనేత కార్మికుల ఆత్మహత్యలను నిలిచిపోయేలా వారికి ఆర్థిక భరోసా కల్పించిందన్నారు. మన కోసం మన భవిష్యత్తు కోసం అలోచించేవారికి అవకాశాలు ఇవా ్వలన్నారు. మన భవిష్యత్తు కోసం మహనీయులు జీవితాలు త్యాగం చేసి విషయాలు తెలుసుకోవాలన్నారు. మన ఆకలి తీర్చటానికి కృషిచేసే వారిని అసెంబ్లీకి పంపించాలన్నారు. ఏప్రిల్ మాసం లాగా ఆగస్టు మానంలో కూడ అనేక మంది మహనీయుల జయంతులు, వర్ధంతులు ఉన్నాయన్నారు. దేవుళ్లను ఏవిధంగా పూజిస్తారో అదేవిదంగా మహానీయులను సైతం పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయుకలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన విటిడిఏ కార్యదర్శి సమ్మయ్య

**వేములవాడ ప్రభాతవార్త:**

వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబును సోమవారం వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ కార్యదర్శి సమ్మయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ఆలయ అభివృద్ది తదితర అంశాలపై చర్చించారు. నిజాయితీ నిబద్దతతో పనిచేస్తే తన సహకారం ఎల్లప్పుడు ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.





## రాజన్న క్షేత్రం భక్తజనసంద్రం

**వేములవాడ ప్రభాతవార్త:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో బారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ప్రాంగాణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 6 గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకుని కోడెమొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు సత్యనారాయణ వ్రతాలు లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. దాదాపు 20 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ ఆధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## గృహలక్ష్మి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొండి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ**



**మంథని - ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహాలక్ష్మి పథకం ద్వార లబ్దిపొందాలకునే అరు ్హలైన వారు ఈనెల 10వ తేదీలోపు సంబంధిత అధికారుల కార్యాలయంలో పూర్తిస్థాయి డాక్యుమెంట్ల ద్వార ధరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. గృహాలక్ష్మి పథకం ద్వార స్వంత స్థలం కల్గి ఉండి ఇల్లులేని పేదవారికి ఇల్లు నిర్మించుకోవటానికి రూ.3లక్షలు సబ్సీడీ ఇవ్వటానికి ప్రభుత్వం గృహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుగుణంగా అర్హత ఉన్న మహిళలు ఈనెల 10లోపు పురపాకల సంఘం కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ లో ధరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌తో పాటు కౌన్సిలర్లు, కోఅప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## రేషన్ అందక ప్రజలకు ఇబ్బందులు

**- అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ**

**- సమస్యల పరిష్కరించాలని అదనపు కలెక్టర్‌కు వినతి**

**ముత్తారం, ప్రభాతవార్త.**



సస్పెండ్‌కు గురైన రేషన్ డీలర్‌కు సంబంధించి రేషన్ అందక గ్రామ ప్రజలు ఇబ్బందులకు గుర వుతున్నారని అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ అన్నారు. ఈ మేరకు అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌ను సోమవారం అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ కలిసి సమస్యను వివరించి, వినతి అందజేశారు. గ్రామంలో రెండు రేషన్ షాపులు ఉండగా, ఐదు నెలల క్రితం పొలం ఎల్లయ్య అనే రేషన్ షాప్ డీలర్ సరిగ్గా నిర్వహించడం లేదని రెవెన్యూ అధికారులు అతన్ని సస్పెండ్ చేశారని తెలిపారు. గ్రామంలో మరో రేషన్ డీలర్ గోలి రాజేశం ద్వారానే ప్రజలకు రేషన్ అందుతుందని, ఇంకో డీలర్‌కు సంబంధించి రేషన్ అందకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. దీనిపై గతంలో తహాశీల్దార్‌కు ఫిర్యాదు చేసిన ఎలాంటి స్పందన లేదని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా మరో రేషన్ డీలర్‌ను నియమించాలని ఈ వినతి ద్వారా అదనపు కలెక్టర్‌ను ఎంపిటిసి కోరారు.